సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
వైయస్సార్ కడప జిల్లా / అన్నమయ్య జిల్లా
మంగళవారం 24 సెప్టెంబర్ 2024 : పేజీలు 8


# ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలి

**చంద్రబాబు నాయుడు అవగాహనతోనే రాష్ట్ర అభివృద్ధి..**
**100 రోజుల పాలనలోనే ప్రజలకు సంక్షేమం**
**ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో – ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి..**




5లో

# రైతాంగాన్ని ఆదుకోవడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

## పొలం పిలుస్తోంది పోస్టర్ల ఆవిష్కరించిన ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి



పులివెందుల మెజర్ న్యూస్ : పొలం పిలుస్తుంది కార్యక్రమం ద్వారా రైతులు నాణ్యమైన అధిక దిగుడులు సాధించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణ. రైతాంగాన్ని ఆదుకోవడమే రాష్ట్ర ప్రభుత్వం ప్రధమ ధ్యేయమని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా సోమవారం ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి నివాసంలో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు రైతన్న సేవలో వ్యవసాయ శాఖ నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా లి"పొలం పిలుస్తుంది" అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టబోతుంది ఇందులో భాగంగా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి మంగళ మరియు బుధవారం వ్యవసాయ అధికారులు, జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారులు, అనుబంధ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి రైతుల పొలాలను రైతులను కలిసి రైతులు నాణ్యమైన అధిక దిగుబడులు పండించడానికి కావలసిన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు అందజేయడం అదేవిధంగా ఆధునిక సాంకేతిక పరికరాలను ఉపయోగించే దిశగా రైతులకు అవగాహన కల్పించడం అదేవిధంగా పండించిన ఉత్పత్తులకు సరైన మద్దతు ధర కల్పించే దిశగా మరియు ఆయా ఉత్పత్తులను సరైన మద్దతు ధరకు కొనుగోలు చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణకు రూపకల్పన చేస్తుంది. రోజుకు రెండు గ్రామాలు చొప్పున ఉదయం రైతుల పొలాలు క్షేత్ర సందర్శన మధ్యాహ్నం 2లో




**అనధికార లేఔట్లతో కోట్లకు పడగలు**
**చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు**
**డీకేటి, చెరువులు కుంటలు స్వాహా**
**గుట్టు చప్పుడు కాకుండా సహకరిస్తున్న రెవిన్యూ,రిజిస్ట్రేషన్ శాఖలు**
**నిబంధనలు గాలికి,, లక్షల రూపాయలు చేతికి**

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్: రియల్ ఎస్టేట్‌ల వలన కొందరికి అత్యాశ పెరిగిపోయి ప్రభుత్వ భూములను, కుంటలను, వాగులను, కాలువలను ఇలా ఒకటేంటి తమకు అనుగుణంగా ఉండే అన్ని స్థలాలను ఆక్రమించి ప్లాట్ల రూపంలో విక్రయిస్తున్నారు. ఇప్పటికే అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా వందలాది ఎకరాల భూములు నిబంధనలకు విరుద్ధంగా రిజిస్టర్ కూడా ఆయన దాఖలాలు ఉన్నాయి. ఎందుకు ప్రధాన కారణం రెవిన్యూ, రిజిస్ట్రేషన్ శాఖలలో రియల్ మాయగాళ్లకు గట్టి మద్దతు ఉండడం, గుట్టు చప్పుడు కాకుండా చేయి తడిపితే చాలు అవి ఎలాంటి పనులైనా చేసేందుకు కొందరు సిద్ధంగా ఉండడంతో రియల్ మాయలు చూస్తే కళ్ళు బైర్లు కమ్మేలా పరిస్థితి అన్నమయ్య జిల్లాలో ఉంది. ముఖ్యంగా అన్నమయ్య అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ అనుమతి లేకుండానే వందలాది లేఅవుట్లు అన్నమయ్య జిల్లాలో కొనసాగుతున్నాయి. ఇందులో చాలామంది రాజకీయ నాయకుల మద్దతుతో ఎటువంటి అనుమతులు తీసుకోకుండానే జోరుగా వ్యాపారాలు, క్రయ విక్రయాలు చేస్తూ కోట్లు గడిస్తున్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలంటే అనేక నిబంధనలు అనుమతులు తప్పనిసరి. అయితే చాలా లేఔట్లకు అటువంటి అనుమతి గాని, నిబంధనలు గాని ఎక్కడ కనిపించవు. ఎందుకంటే సంబంధిత అధికారులు లేఅవుట్లపై 7లో

ఇప్పుడు ఎక్కడ చూసినా రియల్ ఎస్టేట్ రియల్ ఎస్టేట్ అంటూ మారుమోగుతుంది. భూమిని నమ్ముకున్న వాడు ఎప్పటికీ చెడిపోడు అనే నానుడిని నిజం చేస్తూ ఇప్పుడు భూమి బంగారమైంది. అయితే ఆ భూమిని నమ్ముకుని కొందరు నిజాయితీగా వ్యాపారాలు చేస్తూ బాగానే సంపాదిస్తుంటే, మరికొందరు ఆ భూమిని అడ్డం పెట్టుకొని పక్కన ఉన్న ప్రభుత్వ భూములు, చెరువులు కుంటలు కూడా ఆక్రమించి అక్రమ లేఅవుట్లు వేసి కోట్లకు పడగలెత్తుతున్నారు. మరి అలా రియల్ మాయ జరుగుతున్న ప్రాంతాలలో ముఖ్యంగా రాజంపేట, రాయచోటి, మదనపల్లి నియోజకవర్గాలు ముందున్నాయి.

# పేదల కడుపు నింపాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

**ఐదు రూపాయలకే రుచికరమైన టిఫెన్, భోజనం**
**రాష్ట్రంలో ఎవరు ఆకలి కేకలతో అలమటించకూడదు**
**రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

రాయచోటి, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో ఎవరు ఆకలితో అలమటించకుండా పేదల కడుపు నింపాలనదే ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశమని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం రాయచోటి పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ నందు నూతనంగా ఏర్పాటుచేసిన అన్నా క్యాంటీన్ ను రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరితో కలిసి చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ పేదవారి ఆకలి తీర్చడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారం తిరిగి అన్నా క్యాంటీన్లు ప్రారంభించడం జరిగిందన్నారు. గతంలో అన్న క్యాంటీన్లకు ఎంతో ప్రాముఖ్యత ఉండేదని అలాంటి అన్న క్యాంటీన్లను గత ప్రభుత్వం తీసివేయడం జరిగిందన్నారు. 7లో



# ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం

**పులివెందుల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి**



వేముల, మేజర్‌న్యూస్: ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వాన్ని ప్రజల ఆశీర్వదించి 100 రోజులు పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న పులివెందుల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి ఎమ్మెల్సీ బిటి నాయుడు, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారథి రెడ్డి చాలా సంతోషంగా ఉంది అన్నారు. ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తయిన సందర్భంగా సోమవారం పులివెందుల 5లో

# పొలం పిలుస్తుంది కార్యక్రమం

### లింగాల మండల వ్యవసాయ అధికారి రమేష్



లింగాల, మేజర్‌న్యూస్: లింగాల మండలంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పొలం పిలుస్తుంది అనే కార్యక్రమం నియమించారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు రైతన్న సేవలో వ్యవసాయ శాఖ నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పొలం పిలుస్తుంది అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా పెద్దకూడాల సచివాలయం ప్రాంగణంలో మండల ప్రత్యేక అధికారి మురళి మోహన్ రెడ్డి, మండల తహసీల్దార్, మండల పరిషత్ డెవలప్మెంట్ అధికారి, మండల పశువైద్య అధికారి,మరియు మండల నాయకులు విశ్వనాధ్ రెడ్డి, సంజీవ రెడ్డి, గ్రామ రైతుల సమక్షంలో పొలం పిలుస్తుంది పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి రమేష్ మాట్లాడుతూ వారంలో 2 రోజులు పొలం పిలుస్తుంది కార్యక్రమంలో అనగా ప్రతి మంగళ మరియు బుధవారం వ్యవసాయ అధికారులు, జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారులు మరియు అనుబంధ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి రైతుల పొలాలను మరియు రైతులను కలిసి రైతులు నాణ్యమైన అధిక దిగుబడులు పండించడానికి కావలసిన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు అందజేయడం అదేవిధంగా ఆధునిక సాంకేతిక పరికరాలను ఉపయోగించే దిశగా రైతులకు అవగాహన కల్పించడం అదేవిధంగా పండించిన ఉత్పత్తులకు సరైన మద్దతు ధర కల్పించే దిశగా మరియు ఆయా ఉత్పత్తులను సరైన మద్దతు ధరకు కొనుగోలు చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణకు శ్రీకారం చుట్టింది. అదేవిధంగా ఆయా గ్రామాల్లో రైతులకు కావలసిన ఎరువులు పురుగుమందులు మరియు విత్తనాలు కొరత లేకుండా ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఆయన అన్నారు.అలాగే మంగళవారం లింగాల, లోపట్నూతల గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో అధికారులు పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో రైతు సేవ కేంద్ర సిబ్బంది మౌనిక, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సన్న నిమ్మకు కనీస మద్దతు ధర ప్రకటించాలి

### వైయస్సార్ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం



మైదుకూరు,మేజర్‌న్యూస్: బెంగుళూరు నగరం కలాస్ పాల్యం నిమ్మకాయల మార్కెట్ నందు సన్న నిమ్మ రైతులను, వ్యాపారస్తులను కలిసి మాట్లాడుతున్న ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కడప జిల్లా ప్రధాన కార్యదర్శి పోతి రెడ్డి భాస్కర్. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పోతిరెడ్డి భాస్కర్ మాట్లాడుతూ కడప జిల్లాలో పులివెందుల నియోజకవర్గం వేంపల్లి, వేముల, చక్రాయిపేట, కమలాపురం నియోజకవర్గం పెండ్లి మరి, జమ్మ లమడుగు నియోజకవర్గం జమ్మలమడుగు, మైలవరం, ఆర్ ఎస్ కొండాపురం, మైదుకూరు నియోజకవర్గం దువ్వూరు, మైదుకూరు, బద్వేల్ నియోజకవర్గం కలసపాడు, కాసినాయన, అట్లూరు మండలాలలో సన్ననిమ్మను వందల ఎకరాలలో సాగు చేయడం జరిగిందని, అదేవిధంగా జిల్లాలోని ఇతర మండలా లలో కూడా అక్కడక్కడ సన్న నిమ్మను సాగు చేయడం జరిగిందని , సన్న నిమ్మ ధర వేసవికాలంలో ఒక మోస్తారులో ఉంటూ రైతులకు గాని, వ్యాపారస్తులకు గాని గిట్టుబాటు అవుతున్నదని, వేసవికాలం మినహా చలికాలం గాని, ఇతర కాలంలో గాని కనీసం కూలీలకు కూడా డబ్బు రావడంలేదని ధరలు చాలా అద్వాన స్థితికి చేరుకుంటాయని అటువంటి కాలంలో సన్ననిమ్మకు( పులుసు నిమ్మ) కు కనీస మద్దతు ధరను ప్రభుత్వం ప్రకటించడం ద్వారా రైతులను, వ్యాపారస్తులను ఆదుకునే ప్రయత్నం చేయాలని, ఎకరాకు సంవత్సరానికి లక్ష రూపాయలు సాగు ఖర్చు అవుతున్నదని రైతులు తెలియజేశారని కావున సన్న నిమ్మ రైతులను ప్రభుత్వం కనీస మద్దతు ధరను ప్రకటించి ఆదుకోవాలని లేనిపక్షంలో సన్న నిమ్మ రైతుల పక్షాన ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం రైతు సంఘం భవిష్యత్ పోరాటాలకు సిద్ధమని వారు హెచ్చరించారు.

# పవన్ కళ్యాణ్, పరిపాలనపై దృష్టి సారించాలి

### తప్పు చేసినోళ్లు ప్రాయశ్చిత్త దీక్ష చేస్తారు
### కాంగ్రెస్ సీనియర్ నేత డాక్టర్ ఎన్.తులసిరెడ్డి



వేంపల్లె మేజర్‌న్యూస్: రాష్ట్ర డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత్త దీక్ష మాని పరిపాలనపై దృష్టి సారించాలని కాంగ్రెస్ సీనియర్ నేత డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తిరుమల లడ్డు కల్తీ నెయ్యికి సంబంధించిన అంశం మీద గుంటూరు జిల్లా నంబూరు దశావతార వేంకటేశ్వర స్వామి ఆలయంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టడం సమంజసం కాదన్నారు. తప్పు చేసిన వారు ప్రాయశ్చిత్త దీక్ష చేస్తారని, కల్తీ నెయ్యి వ్యవహారంలో పవన్ కళ్యాణ్ తప్పు లేదు.. మరి ఆయనెందుకు దీక్ష చేపట్టాలన్నారు. అపరాధం చేసినోళ్లపై కలియుగ దైవం వేంకటేశ్వర స్వామి చూసుకుంటారని, వారిని శిక్షిస్తారన్నారు. డిప్యూటీ సీఎం చేయాల్సిన పనులు చాలా ఉన్నాయన్నారు. గ్రామ పంచాయతీలు, మండల, జిల్లా పరిషత్తులకు విధులు, నిధులు అధికారులు బదిలీ చేయాలన్నారు. ఇప్పటికీ ఉత్సవ విగ్రహాలుగానే ఉన్నాయని, వీటిపై దృష్టి సారించాలని తులసిరెడ్డి కోరారు. సంపద కేంద్రాలు దరిద్ర కేంద్రాలుగా, గ్రామీణ రోడ్లు అధ్వానంగా, అటవీ అనుమతులు రాక అనేక అభివృద్ధి పనులు నిలిచినట్లు తెలిపారు. పవన్ ప్రాయశ్చిత్త దీక్షను విరమించి నిలిచిన అభివృద్ధి పనులపై దృష్టి పెట్టాలని తులసిరెడ్డి సూచించారు.

## పవన్ కళ్యాణ్ రెచ్చగొట్టడం తగదు

### లీగల్ సెల్ చైర్మన్ వై.రమేష్ బాబు



కడప లీగల్, మేజర్‌న్యూస్: డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మనువాద వారసుడిగా హిందువులను రెచ్చగొట్టి రాష్ట్రంలో గొడవలు సృష్టించేందుకు ప్రయత్నం చేయడం సరికాదని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర లీగల్ సెల్ చైర్మన్ వై రమేష్ బాబు పేర్కొన్నారు సోమవారం ఆయన నగరం లో మీడియాతో మాట్లాడుతూ తిరుమల దేవస్థానంలో లడ్డుల నాణ్యత గురించి, దానికి సంబంధించిన రివర్స్ టెండరింగ్ లో జరిగిన అవకతవకల వల్ల అందులో స్వచ్ఛమైన ఆవునెయ్యి లేక పోవడం అనేక అనుమానాలు చోటు చేసుకోవడం బాధాకరమన్నారు ప్రపంచ ప్రసిద్ధి గాంచిన తిరుమల పై హిందూ మత వాదులు, ఇతరులు గగ్గోలు పెడుతున్నారని దీని వల్ల సెక్యులర్ భారత దేశంలో మత సామరస్యా నికి భంగం వాటిల్లే ప్రమాదం ఉందని చెప్పారు.నిజంగా అందులో ఏవైనా అవకతవకలు జరిగిఉంటే విచారణ జరిపించి చట్టపరమైన చర్యలు తీసుకో వాలని కోరారు. కేవలం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి క్రైస్తవుడనే బూచికగా చూపి ఇలా రాద్ధాంతం చేయడం మంచి పద్ధతి కాదన్నారు ఇప్పటికే కేంద్ర బిజెపి ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులను నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నుతోందని ధ్వజమెత్తారు అంతే కాకుండా మత మార్పిడిలంటూ దళితులు, దళిత క్రైస్తవుల పై దాడులు చేస్తున్నారని విమర్శించారు సిఎం చంద్రబాబు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేస్తున్న ఇలాంటి వ్యాఖ్యల వల్ల దళితులు బడుగు బలహీన వర్గాలకు రక్షణ లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తంచేశారు ఈ విషయం లో ముఖ్య మంత్రి చంద్రబాబు కూడా అనాలోచితంగా మాట్లాడు తూ రాద్ధాంతం చేయడం విడ్డూర మన్నారు ఎంతో అనుభవంతో పాటు నియమ నిష్ఠలు గల బ్రాహ్మణ అర్చకులు ఉండే తిరుమ లలో లడ్డు ల్లో జంతువుల కొవ్వు కలిపారని చెప్పడం నమ్మశక్యంగా లేదన్నారు ఇది అందరినీ అవమాన పరచడం, అనుమానించడమే అవుతుందని వాపోయారు ఇప్పటి కైనా పాలకులు సమన్వయం పాటించాలని కోరారు

# రైతాంగాన్ని ఆదుకోవడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

(మొదటి పేజీ తరువాయి)

ఆయ రైతు సేవ కేంద్రాల పరిధిలో గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుంది. రైతుల పంట పొలాల్లో క్షేత్ర సందర్శనలో భాగంగా రైతులకు ఆయా పంటల్లో వచ్చే వివిధ రకాల తెగుళ్ళు మరియు పురుగులు నివారణకు అదేవిధంగా ఆయా పంటలలో పోషకాలు నివారణకు తగిన సూచనలు సలహాలు ఇవ్వడం జరుగుతుంది. అదేవిధంగా ఆయా గ్రామాల్లో రైతులకు కావలసిన ఎరువులు పురుగుమందులు మరియు విత్తనాలు కొరత లేకుండా ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో పులివెందుల డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి ,టెక్నికల్ వ్యవసాయ అధికారి సునీల్ కుమార్ రెడ్డి మరియు స్థానిక డివిజన్ పరిధిలోని మండల వ్యవసాయ అధికారులు చెన్నారెడ్డి, రమేష్, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయానికి షెల్ఫ్, పుస్తకాలు వితరణ



కలసపాడు, మేజర్‌న్యూస్ : కాశీనాయన మండలంలోని వరికుంట్ల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలోని గ్రంథాలయానికి వివేకానంద ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో ఆ సంస్థ గౌరవ సలహాదారులు రాజోలి శ్రీధర్ రెడ్డి చేతల మీదుగా ఒక షెల్ఫ్ ను మరియు పుస్తకాలను వితరణ చేశారు. ఈ సందర్భంగా సంస్థ రాజోలి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ తలదించి నావైపు చూడు, నిన్ను తల ఎత్తుకునేలా చేస్తాను అంటుంది పుస్తకమేనని పేర్కొన్నారు. కానీ, సాంకేతిక రంగంలో వచ్చిన మార్పుల వల్ల మొబైల్స్, టెలివిజన్స్ వచ్చాక విద్యార్థులు పాఠ్య పుస్తకాలు తప్ప ఇతర పుస్తకాలు చదివే అలవాటు తగ్గిపోయిందన్నారు. కానీ, పుస్తకాలు చదవడాన్ని ప్రోత్సహించాలన్న ఉద్దేశ్యంతో వివేకానంద ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో ఒక ఇనుప షెల్ఫ్ మరియు కొన్ని పుస్తకాలను అందజేశామన్నారు. తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుంచుకుంటే లక్ష్యసాధనలో కష్టం ఉండదని బాలికలకు సూచించారు. పేదరికమనే అడ్డు గోడలను పడగొట్టాడానికి చదువే ఆయధమన్నారు. వివేకానంద ఫౌండేషన్ వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ వృద్ధాప్యంలో తల్లిదండ్రులను ప్రేమతో చూసుకోవాలని, పుస్తక పఠనం అలవాటుగా మార్చుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పి. మెర్సీ రాణి, ఉపాధ్యాయునిలు స్వర్ణలత, నౌజియా, పి. శ్రీదేవి విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ధ్యానం దినచర్య కావాలి!



ఖాజీపేట, మేజర్‌న్యూస్ : మండల కేంద్రమైన ఖాజీపేట లోని ఆదర్శ పాఠశాల, కస్తూర్బా పాఠశాలలోని విద్యార్థులకు సోమవారం రోజున స్పిరిచువల్ సొసైటీ ధ్యాన ప్రచార కార్యదర్శులు బంగ్ల ఆంజనేయ రెడ్డి, రామ సుబ్బారెడ్డి వారి ఆధ్వర్యంలో ఆయా పాఠశాలలోని విద్యార్థులకు ఉపాధ్యాయులకు ధ్యానంపై వారికి అవగాహన కల్పించారు. ప్రతి విద్యార్థి ధ్యానం చేయడం దిన చర్యలో ఒక భాగం చేసుకోవాలని వారు పేర్కొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ధ్యానం చేయడంవల్ల ఏకాగ్రత జ్ఞాపకశక్తి పెరుగుతుందని ధ్యానం ద్వారా మానసిక ప్రశాంతత,నాది మండల శుద్ధి,జరుగుతుందన్నారు అంతేకాకుండా ఆత్మస్థైర్యం పెరుగుతుందని నైపుణ్యశక్తి లభిస్తుందని భవిష్యత్తులో ఎలాంటి వ్యాధుల బారిన పడకుండా ధ్యానం ఉపకరిస్తుందన్నారు అదే విధంగా గాంధీ మహాత్ముడు ప్రవచించిన అహింసో పరమో ధర్మః అన్న వాక్కును వారు సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు.పిరమిడ్ సంస్థ సభ్యులు గుండం.శైలజ శోభిత జయలక్ష్మి ప్రసాద్ నరసింహులు శ్రీనివాస్ రెడ్డి వెంకటసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం



రాజంపేట, మేజర్ న్యూస్ రాజంపేటలోని మున్సిపల్ కార్యాల యం నందు స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది ఈ వైద్య శిబిరానికి రాజంపేట మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసరెడ్డి అధ్య క్షత వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమ ర్నాథ్ రెడ్డి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇన్చార్జ్ పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ రాజంపేట మున్సిపాలిటీలో పనిచేస్తున్న సఫాయి కార్మికులకు మరియు 60 సంవత్సరాల పైబడిన మహిళలకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం చాలా మంచి శుభ పరిణామం అని వారు నిత్యం ప్రజల్లో తిరుగుతూ పరిసరాలను పరిశుభ్రం చేయడంలో వారికి ఎన్నో రకాల ఇబ్బందులు ఉంటాయి కాబట్టి వారందరికీ ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వ హించి వారికి మందులు పంపిణీ చేయడం ప్రజలందరూ కూడా మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని రాజంపేటను చెత్త రహిత రాజం పేటగా చేయడానికి అందరూ భాగస్వామ్యం కావాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్య క్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ నాగేశ్వరరావు మున్సిపల్ వైస్ చైర్మన్ రవి వైద్య సిబ్బంది బిజెపి నాయకులు రాంప్రసాద్ కృష్ణ యాదవ్ రామ జగదీష్ పట్టుపోగుల ఆదినారాయణ షబ్బీర్ అహ్మద్ ఇతర వైద్య సిబ్బంది కార్మికులు పాల్గొన్నారు.

# దాదంవడ్డిపల్లిలో మంచి ప్రభుత్వానికి నీరాజనాలు



తంబళ్లపల్లి , మేజర్ న్యూస్ తంబళ్లపల్లి మండలం లోని పరసు తోపు పంచాయతీ దాదంవడ్డిపల్లిలో సోమవారం ఇది మంచి ప్రభు త్వం కార్య క్రమానికి ప్రజలు నీరాజనాలు పలుకుతున్నట్లు టిడిపి నాయకులు తేపల్లి రెడ్డెప్ప, డేరంగుల రెడ్డెప్ప విలేకరులకు తెలిపారు, ఉదయం తంబల్లపల్లి ఇంచార్జి జయచంద్ర రెడ్డి ఆదేశాలు మేరకు పంచాయతీ లోని గ్రామాల్లో టిడిపి నాయకులు, కార్యదర్శి సోముశేఖర్ తన సిబ్బంది తో ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం 100 రోజుల పాలనలో చేసిన పథకాలను వివరించారు, ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు,అనంతరం ఇంచార్జి జయచంద్ర రెడ్డి దృష్టి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు, కూటమి ప్రభుత్వ పాలనలో సీఎం చంద్రబాబు నాయుడు సహకారంతో జయచంద్ర రెడ్డి తంబల్లపల్లి అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు,అంతకుముందు గ్రామాల్లో ఇంటింటికి వెళ్లినా ప్రజలు 74 వయస్సులో ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు వరద కష్టాలు చూశామని,కష్టాల్లో ఉన్నా వైకాపా అవినీతి పాపాలను ప్రక్షాళన చేస్తూ రాష్ట్ర భారాన్ని మోస్తూన్న అభినయ కృషివలుడని కొనియాడారు,

# దళవాయి పల్లి పాఠశాలలో స్వచ్ఛత హి సేవ



పుల్లంపేట, మేజర్ న్యూస్ పుల్లంపేట మండలం దలవాయి పల్లి ప్రాథమిక పాఠశాలలో సోమవారం స్వచ్ఛత హి సేవ కార్యక్రమాలలో రెడ్యూస్, రీ యూస్, రీ సైక్లింగ్‌లో భాగంగా పాఠశాల పరిసర ప్రాంతాలలో ఉన్న ప్లాస్టిక్ బాటిల్స్ ఉపయోగించి పూల తొట్టెలు, వేలాడే పూల తొట్టెలు, స్పూన్స్,ఫ్లవర్ వాజులు,పెన్ స్టాండ్స్,డస్ట్ బిన్‌లు తయారు చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు శ్రీరాందాస్ రమణ మాట్లాడుతూ ప్లాటిక్ వల్ల జరిగే అనర్థాలను చక్కగా వివరించి, ప్లాస్టిక్ వల్ల జరిగే నష్టాన్ని అరికట్టాలంటే ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి ,ప్లాస్టిక్ వస్తువులు ని మరలా మరలా వాడాలని అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులు కావున వాళ్ళ ద్వారా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, వాటిని తిరిగి ఎలా వాడాలో నేర్పాలి అని అన్నారు. పిల్లలు ఎంతో ఉత్సా హంగా వారి తల్లిదండ్రులు సహాయంతో ప్లాస్టిక్ బాటిల్స్ తో వివిధ వస్తువులు తయారు చేశారు.

# డ్వాక్రా సంఘాల బలోపేతానికి ప్రభుత్వం కృషి

## మెప్మా అర్బన్ మార్కెట్‌ను ప్రారంభించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



రాయచోటి,మేజర్ న్యూస్ : డ్వాక్రా సంఘాల బలేపోవటానికి ప్రభుత్వం విశేష కృషి చేస్తోందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం రాయ చోటి పట్టణంలోని ఆర్టిసి బస్టాండ్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన మెప్మా అర్బన్ మార్కెట్ ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభు త్వం డ్వాక్రా సంఘాల బలపటానికి విశేష కృషి చేస్తుందని గతంలో డ్వాక్రా సంఘాలకు ఇచ్చే రుణాలను ఐదు నుండి 10 లక్షల వరకు పెంచడం జరి గిందన్నారు. డ్వాక్రా మహిళలు ఉత్పత్తి చేసే బ్యాగులు, తిను బండారాలు తదితర వస్తువు లను మెప్మా అర్బన్ మార్కెట్ ద్వారా విక్రయించుకుని ఆర్థిక అభివృద్ధి చెందాలన్నారు. డ్వాక్రా సంఘాలు ఉత్పత్తి చేసే వివిధ రకాల ప్రోడక్ట్స్ ను నెలలో రెండు రోజులపాటు మెప్మా అర్బన్ మార్కెట్ నందు విక్రయిం చుకునేందుకు మెప్మా అర్బన్ మార్కెట్ సెంటర్‌ను ప్రారంభించడం సంతోషించ దగ్గ విషయమన్నారు.నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరిని డ్వాక్రా సంఘా లలో చేర్పించి సంఘాల బలోపేతానికి డ్వాక్రా సభ్యులు కృషి చేయాలన్నారు.

# తిరుమల పవిత్రతకు మచ్చ తీసుకొచ్చిన మాజీ సీఎం జగన్

## - టిడిపి నాయకులు ఆర్.జె.వెంకటేష్ విమర్శ



మదనపల్లె టౌన్, మేజర్ న్యూస్ : కలియుగ దైవం శ్రీవెంకటేశ్వర స్వామికి అత్యంత ప్రీతిదాయకమైన లడ్డుని ఆవు పందికొవ్వుతో తయారు చేసిన నూనెను ఉపయోగించి అపవిత్రం చేయడం దుర్మార్గమని రాజంపేట టిడిపి అధికార ప్రతినిధి ఆర్.జే.వెంకటేష్ విచారం వ్యక్తం చేశారు.సోమవారం మదన పల్లిలోని తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలోనే కాకుండా ప్రపంచ నలుమూలల ఉన్న హిందువుల మనోభాలను దెబ్బతిసిన మాజీ ముఖ్య మంత్రి జగన్,టీటీడీ మాజీ చైర్మన్లయిన వైవీ సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డి మాజీ ఈఓ ధర్మారెడ్డిపై సిబిఐ విచారణ చేసి కఠినంగా శిక్షించాలని కోరారు.కాసులకు కక్కుర్తి పడి వడ్డీకాసుల వాడిని మోసం చేశారని ఎద్దేవా చేశారు.చరిత్రలో ఎన్నడూ లేని విదంగా జగన్ అండ్ కో చేసిన ఈపనికి యావత్ హిందూ లోకం కన్నెర్ర చేసిందని,ఆ దేవదేవునితో పెట్టుకున్న వారు కాలగర్భంలో కలిసిపోయా రని గుర్తు చేశారు. గత ఐదు సంవత్సరాల వైసీపీ పాలనలో ప్రజలను ఎలా మోసం చేశారో అందుకు ప్రజలు కుడా అదేవిదంగా బుద్ధి చెప్పారని,ఆ దేవదేవుని విషయంలో కూడా అదే జరుగుతుందన్నారు.ఇదంతా కూడా డబ్బుకి ఆశ పడి చేశారా లేక హిందూ సాంప్రదాయాన్ని దెబ్బతియాలని చేశారా అనేది తెలియాల్సి ఉందని ఆయన వెల్లడించారు.

# వృద్ధ బధిరులకు వినికిడి యంత్రాలు పంపిణి



మదనపల్లె టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని వెలుగు సంస్థ (వెలుగు ప్రత్యేక పాఠశాల వృదా శ్రమం) ఆవరణంలో వెలుగు సెక్రటరీ యం.ఉదయ్ మోహన్ రెడ్డి వృద్ధ బధిరుల కు ఉచితంగా వినికిడి యం త్రాలని అందజేయడం జరిగింది.అన్నమయ్య జిల్లా, గొల్లపల్లి, శీతివారిపల్లికి చెందిన శాంతమ్మ, బి.కొత్తకోట మండలం, బీరంగికి చెందిన యస్.సీతా రామిరెడ్డికు వినికిడి యంత్రాలను అందజేశారు.అదేవిదంగా భారతీయ జనతా పార్టీ, రాజంపేట పార్లమెంట్ డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ లోకేష్ కుమార్ వెలుగు సంస్థకు విచ్చేసి,వెలుగు సెక్రటరీ యం.ఉదయ్‌మోహన్ రెడ్డిని సంప్రదించి వృద్దులకు హియరింగ్ ఎయిడ్ అవసరమని కోరగా ఉచితంగా వినికిడి యంత్రాలను అందజేశారు.

# మంచి ప్రభుత్వానికి మద్దతుగా నిలవండి

## మండల టిడిపి అధ్యక్షులు భానుగోపాల్ రాజు



వీరబల్లి, మేజర్ న్యూస్ మంచి ప్రభుత్వానికి ప్రతి ఒక్కరూ మద్దతు గా నిలవాలని, అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ప్రజా సంక్షేమం ఏంటో చూపిస్తున్న ప్రభుత్వానికి ప్రతి ఒక్కరు అండగా నిలిస్తే రాష్ట్రంలో మరింత అభివృద్ధి సాధించడం వీలవుతుందని వీరవల్లి మండల తెలుగుదేశం అధ్యక్షులు భానుగోపాల రాజు తెలియజేశారు. సోమవారం వీరపల్లి మండల కేంద్రంలో వారు మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమం అందించి అభివృద్ధికి రెక్కలు తొడిగిన ప్రభు త్వం మన కూటమి ప్రభుత్వము అని పేర్కొన్నారు. ఆదివారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించి ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రం అందిం చడంతోపాటు వారి ఇళ్లకు స్టిక్కర్లు అతికించడం జరిగింది. ఈ ప్రభుత్వం వంద రోజుల్లో చేపట్టిన సంక్షేమం అభివృద్ధి గురించి ప్రజలకు వివరించడం జరిగింది. ఇకపై కూడా ప్రజల ఆకాంక్షలకు, అవసరాలకు అనుగు ణంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని చంద్రబాబు హామీ ఇస్తున్నారు అని తెలియ జేశారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం నాయకులు, కూటమి నాయ కులు పాల్గొన్నారు.

# పొలం పిలుస్తోంది రైతన్నలు సద్వినియోగం చేసుకోవాలి

## - ఎమ్మెల్యే షాజహాన్ బాషా



మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : 24వ తేదీ అనగా మంగళ వారం నుండి పొలం పిలుస్తోంది కార్యక్రమం మదనపల్లి మండలంలో ప్రారంభం కానున్న నేపథ్యంలో సోమవారం గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మదనపల్లి శాసనసభ్యులు ఎం.షాజహాన్ బాషా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్యక్రమంలో భాగంగా వారంలో మంగళ,బుధవారాలు రెండురోజులపాటు రోజుకు రెండు రైతు సేవా కేంద్రాల పరిధిలో వ్యవసాయ, ఉద్యాన, సెరికల్చర్, పశుసంవర్ధక శాఖ అధికారులు రైతుల పొలాల్లో పర్యటించి వారికి సమస్య లను గురించి చర్చించి అవసరమైన సాంకేతిక సలహాలను ఇవ్వడం కోసం ఈ కార్యక్రమం నిర్వహించబడుతోందన్నారు. రైతులకు కావలసిన ఇతర అంశా లను పైఅధికారులకు నివేదించడం కొరకు ఒక అనుసంధాన కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించ బడుతుందని, కావున రైతులు ఈ కార్యక్రమాన్ని ఉపయోగించుకుని తగిన సాంకేతిక సలహాలు రైతులు పొందా లన్నారు. మంగళవారం మదనపల్లి మండలం, బసినికొండ కొండామర్రి పల్లి గ్రామాలలో ఈ పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరుగుతుం దన్నారు. ఈ కార్య క్రమంలో వ్యవసాయ శాఖ ఏడి శివశంకర్, మదనపల్లి నియోజకవర్గ వ్యవసాయ అధికారులు నాగప్రసాద్, మోహన్‌కుమార్, మురళీమోహన్ ఉద్యాన అధికారి ఈశ్వర్ ప్రసాద్ రెడ్డి, టిడిపి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు చమ్మర్తి జగన్మోహన్ రాజు, విద్యాసాగర్, రామ్మూర్తి నాయుడు, పురుషోత్తం, సుధాకర్, విజయమ్మ, లక్ష్మన్న, పఠాన్ ఖాదర్ ఖాన్, నాగార్జున బాబు, నవీన్ చౌదరి, విజయకుమార్ పాల్గొన్నారు.

# ఆలయానికి రూపానందరెడ్డి నగదు వితరణ



రైల్వేకోడూరు మేజర్ న్యూస్ రైల్వే కోడూరు నియోజకవర్గం లోని లింగిరెడ్డిపల్లి గ్రామంలోని దేవాలయానికి లక్ష రూపాయల నగదు ను రూపానంద రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆలయానికి అవసరం అయ్యే పది లక్షల రూపాయలను ఎండోమెంట్ ద్వారా అందజేసేందుకు కృషి చేస్తానని ఆయన గ్రామస్తులకు తెలిపారు. అడిగిన వెంటనే ఆలయానికి విరాళం ఇచ్చిన సందర్భంలో గ్రామస్తులు రూపానందరెడ్డిని సన్మానించారు.

# ఘనంగా డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి జన్మదిన వేడుకలు





మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : ఏబీసీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి జన్మదిన వేడుకలు సోమవారం నిరాడంబరంగా జరిగాయి. ఏబీసీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలుచోట్ల అన్న వితరణ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. సోమవారం తన తన జన్మదినాన్ని పురస్కరించుకొని భాస్కరాచారి సర్వజన బోధన ఆసుపత్రి నందు రోగులకు సిబ్బందికి అన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు.అదేవిధంగా సొసైటీ కాలనీ పార్క్ పక్కన గల వార్డు సచివాలయం నందు పారిశుద్ధ్య కార్మికులకు సిబ్బందికి భోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అలాగే పారిశుద్ధ్య సిబ్బందితో కలిసి తాను భోజనం చేశారు.అంతేకాకుండా మదనపల్లి లయన్స్ కంటి ఆసుపత్రి నందు వైద్య శిబిరానికి వచ్చిన రోగులకు వారి సహాయకులకు సిబ్బందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.మదనపల్లి మున్సిపల్ కార్యాలయం నందు పారిశుద్ధ్య కార్మికులందరికీ ఒక పూట నాణ్యమైన భోజనాన్ని అందజేశారు. అన్న వితరణ కార్యక్రమాలు అన్నింటిలోనూ తాను స్వయంగా పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి వారితో మమేకమయ్యారు.ప్రతి ఏటా పుట్టినరోజు సందర్భంగా ఆనవాయితీగా అన్నదాన కార్యక్రమాలతోపాటు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందన్నారు.ఇందులో భాగంగానే ఈ ఏడాది పారిశుధ్య కార్మికులకు,వైద్యం కోసం వచ్చిన రోగులకు వారి సహాయకులకు ఒకపూట నాణ్యమైన భోజనాన్ని ఏర్పాటు చేసి ఆకలి తీర్చాలన్న సదుద్దేశంతో అన్న వితరణ కార్యక్రమాలను పెద్దఎత్తున ఏర్పాటు చేశామన్నారు.ఆకలితో ఉన్నవారికి కడుపునిండా భోజనం అందించి ఆకలి తీర్చడం ఎంతో సంతృప్తిని సంతోషాన్ని కలిగించిందని అప్పినపల్లి భాస్కరాచారి పేర్కొన్నారు. అన్నం పరబ్రహ్మ స్వరూపం అన్న సూక్తిని నిజం చేసే విధంగా భవిష్యత్తులోనూ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ఏబీసీ ఫౌండేషన్ ద్వారా లాభాపేక్షకు అతీతంగా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని స్పష్టం చేశారు.నేడు జరిగిన అన్న వితరణ కార్యక్రమాల్లో వందలాది మందికి కడుపు నింపడం ఎంతో సంతృప్తినిచ్చిందని, ఇదే విధంగా రానున్న రోజుల్లోను ముందుకు సాగుతా మన్నారు. కార్యక్రమంలో మరసం ప్రధాన కార్యదర్శి లింగాల యుగంధర్ ఆచారి, మాసూన్ వలి, వార్డు సచివాలయం కార్యదర్శులు పూజిత, శివయ్య, పారిశుధ్య విభాగం మేస్త్రి శంకర,రమణ ప్రసాద్, పాలేటమ్మ కవిత, గౌరమ్మ, జానకి, మున్సిపాలిటీ పారిశుద్ధ్య విభాగం నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

# సిమెంటు రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన మంత్రి మడ్డిపల్లి



చిన్నమండెం మేజర్ న్యూస్ చిన్నమండ మండలం, బోరెడ్డి గారి పల్లెలో సోమవారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సిమెంటు రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ... గతంలో గ్రామాలు అభివృద్ధికి నోచుకోక ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొనే వారిని నేడు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి గ్రామానికి సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కరించడం జరుగుతుందన్నారు. రాయచోటి నియోజక వర్గం లోని రాయచోటి, సంబేపల్లి, గాలివీడు, లక్కిరెడ్డిపల్లె, రామాపురం, చిన్నమండెం మండలాలలో ప్రతి గ్రామానికి సిమెంటు రోడ్లు, డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కొన్ని గ్రామాలలో నీటి సమస్య అధికంగా ఉందని నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. రాబోయే ఐదు సంవత్సరాలలో రాయచోటి నియోజక వర్గం రూపురేఖలు మార్చి మరింత అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు.

# మంచి ప్రభుత్వానికి మద్దతు ఇవ్వండి

## ప్రతి ఒక్కరికి మంచి జరుగుతుంది ...ఎమ్మెల్యే గెలుపు సహకరించిన వారికి ధన్యవాదాలు

## పుల్లంపేట అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

## రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జ్ ముక్కా రూపానందరెడ్డి







పుల్లంపేట, మేజర్ న్యూస్ రాష్ట్రంలో ఏర్పడిన మంచి ప్రభుత్వానికి ప్రతి ఒక్కరూ మద్దతు ఇవ్వాలని, ప్రతి ఒక్కరికి ఈ ప్రభుత్వంలో మంచి జరుగుతుందని, రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థి గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని, ముఖ్యంగా పుల్లంపేట మండలంపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి చేసేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తామని రైల్వేకోడూరు టిడిపి ఇన్చార్జ్ ముక్కా రూపానంద రెడ్డి తెలియ జేశారు. సోమవారం పుల్లంపేట మండలంలో మూడవ రోజు " ఇది మంచి ప్రభుత్వం " ప్రభుత్వం కార్యక్రమానికి టిడిపి ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి, ముక్కా సాయి వికాస్ రెడ్డి, ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుల్లంపేట మండల ప్రజలు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ గెలుపుకు ఎంతగానో కృషి చేసినందుకు ధన్యవాదములు తెలపారు.పుల్లంపేట పట్టణంలోని బైపాస్ రోడ్డు ఎస్ బి కళ్యాణ మండపం నందు మూడవ రోజు ప్రభుత్వం చేసిన మంచి ప్రజలకు ఇది మంచి ప్రభుత్వం అని చెప్పడమే కాక వారి సమస్యలు విని పరిష్కరిం చేందుకు ప్రజా వేదికగా దోహదపడుతుందని వారు తెలియజేశారు. అనం తరం వంద రోజుల్లో ప్రభుత్వం చేసిన పథకాలు వివరిస్తూ, ప్రజల దగ్గర అర్జీలు తీసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి, కొన్ని సమస్యలు అక్కడి కక్కడే పరిష్కరించడం జరిగింది. పుల్లంపేట మండలలోని వెలుగు డిపార్ట్మెంట్లో టి బలిజ పల్లి అరుంధతి వాడకు చెందిన ఇందుకూరి మణెమ్మ వి.వో.ఏ. గా పనిచేసి ఆకస్మిక మరణం చెందడం వల్ల తోటి వి.వో.ఏలు తన వంతు సహాయంగా దాదాపు 90 వేల రూపాయల చెక్కును ముఖ్య అతిధుల చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఇంచార్జ్ ముక్కా రూపా నంద రెడ్డి వారి అందరిని అభినందిస్తూ తన వంతు సహాయంగా 50 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని చేస్తానని ప్రకటిస్తూ, వారి కుటుంబానికి అండగా నిలిచి, తన గొప్పతనాన్ని చాటుకున్నారు.కార్యక్రమంలో పలు శాఖ అధికారులు, ప్రజలు, ఎన్డీఏ కొట్టుమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి మారుమూల గ్రామానికి సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ కాలువలు

సిమెంటు రోడ్డు ప్రారంభోత్సవంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి





రామాపురం మేజర్ న్యూస్: రాయచోటి నియోజక వర్గంలోని ప్రతి మారుమూల గ్రామానికి సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయడం జరుగుతుందని మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని బండపల్లి టోల్ ప్లాజా నుంచి శ్రీ మహావిష్ణువు దేవస్థానం వరకు నిర్మించిన సిమెంట్ రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాబోయే ఐదు సంవత్సరాలలో ప్రతి మారు మూల గ్రామానికి సిమెంటు రోడ్లు, డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేసి సుందరంగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. నియోజ కవర్గంలోని ప్రజలు ఎటువంటి సమస్యలున్న తమ దృష్టికి తెచ్చినట్ల యితే వాటిని పరిశీలించి సమస్యలన్నీ పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ పప్పి రెడ్డి హరినాథ్ రెడ్డి పాల్గొన్నారు.

**చిట్లూరు మాలపల్లె వాసుల దాహార్తిని తీర్చిన మంత్రి మండిపల్లి**

మండలంలోని చిట్లూరుపంచాయతీ మాలపల్లిలో ఐదు సంవత్సరాలుగా త్రాగునీటి సమస్య నెలకొని ఉండడంతో సమస్యను గాలివీటి సురేంద్ర రెడ్డి వెంటనే మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే మంత్రిగారు ప్రత్యేక చొరవ తీసుకొని ఆ గ్రామానికి తాగునీటి బోరు ఏర్పాటు చేశారు. నీళ్లు పుష్కలంగా పడడంతో సోమవారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా త్రాగునీటి బోరు ప్రారంభించి ఆ గ్రామానికి త్రాగునీటి సమస్యను తీర్చడంతో గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు గాలివీటి సురేందర్ రెడ్డి దేవదర్శన్ రెడ్డి, చిన్న కృష్ణారెడ్డి, భవనం వెంకటరామిరెడ్డి బీసీ నాయకులు రామకృష్ణ గౌడ్ ఓబులేసు దర్బార్ వెంకటరమణ మల్లికార్జున రమేష్ ప్రకాష్ పాల్గొన్నారు

# అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు

## ప్రజా దర్బార్ ద్వారా ప్రజల సమస్యలు అక్కడికక్కడే పరిష్కారం

## మంత్రి మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



రామాపురం మేజర్ న్యూస్ : రాయచోటి నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం రామాపురం మండలం గువ్వల చెరువు పాఠశాలలో ప్రాథమిక ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించిన “ఇది మంచి ప్రభుత్వం” ప్రజా దర్బార్ కార్యక్రమానికి మంత్రి రాంప్రసాద్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథరెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... గత ఐదు సంవత్సరాలలో ప్రజలు ఎన్నో కష్టాలు ఎదుర్కొని నానా ఇబ్బందులకు గురయ్యారని నేడు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉన్నారన్నారు. ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తయిన శుభ సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం అని పండుగ వాతావరణంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిం చడం జరుగుతుందన్నారు. రాయచోటి నియో జక వర్గంలోని రాయచోటి, తంబళ్లపల్లె, పీలేరు, నియోజకవర్గాలలో నీటి సమస్య అధికంగా ఉందని నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అన్నమయ్య జిల్లాలో రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. కలెక్టర్ శ్రీధర్ చామ కూరి మాట్లాడుతూ.... అన్నమయ్య జిల్లాలో అర్హులందరికీ పారి దర్శకంగా ప్రభుత్వ పథకాలు అందజేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తయిన శుభ సందర్భంగా “ఇది మంచి ప్రభుత్వం” ప్రజా దర్బార్ కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి అక్కడికక్కడే సమస్యలు పరిష్కరించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మెగా డీఎస్సీ ద్వారా 16,437 టీచర్ పోస్టులు పారదర్శకంగా భర్తీ చేసి నిరుద్యోగ సమస్యను నివారించేందుకు చర్యలు చేపడుతుందన్నారు. గువ్వల చెరువులో అంజనా రెడ్డి ఆధ్వ ర్యంలో అంగన్వాడి గర్భవతులకు చీర సారె మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శరాజేంద్రన్, మాజీ ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి, ఆర్డీవో రంగస్వామి, డిపిఓ ధనలక్ష్మి, వివిధ శాఖల అధికారులు టిడిపి నాయకులు చంద్రమౌళి. రేఖం ఆంజనేయులు. చిట్టి రామ సుబ్బయ్య. గ్రామ సర్పంచ్ రత్నమ్మ. బ్రదర్స్ ఆజాం. తిమ్మారెడ్డి. అంజనా రెడ్డి .డాక్టర్ శీను. నాయకులు కార్యకర్తలు ప్రజలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలి

వల్లూరు మేజర్‌న్యూస్: ప్రతి కుటుంబానికి సంక్షేమం, గ్రామ గ్రామాన అభివృద్ధి చేసి చూపిస్తాడు మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని కమలాపురం శాసనసభ్యుడు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి అన్నారు, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా వల్లూరు మండల పరిధిలోని అంబవరం గ్రామంలో సోమవారం అధికారులు ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, ఎమ్మెల్యేగా అయిన తర్వాత తొలిసారిగా అంబవరం గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యేకి ఘనంగా సన్మానం చేసిన స్థానిక ప్రజలు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి మాట్లాడుతూ 100 రోజుల ఎన్డీఏ ప్రభుత్వ పాలనలో మన రాష్ట్రంలోని ప్రతి ఇంటికి సంక్షేమం, గ్రామ అభివృద్ధికి నిధులు రావడం జరిగిందన్నారు, అభివృద్ధి లేని మన రాష్ట్రానికి చంద్రబాబు నాయుడు అవగాహనతోనే అభివృద్ధి సాధ్యం అన్నారు, గత ప్రభుత్వంలో 5 సంవత్సరాల పాలనలో గ్రామ పంచాయతీలకు ఎటువంటి నిధులు రాలేదు, నూతనంగా ఏర్పడిన ఎన్డీఏ ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు అవగాహనతో గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం నిధులు రావడం జరిగిందన్నారు, మండల పరిధిలో ఒక్క అంబవరం గ్రామపంచాయతీలోని రోడ్లు డ్రైనేజీలకు 40 లక్షల నిధులు కేటాయించడం జరిగిందన్నారు, ప్రతి ఒక్కరికి మేలు జరుగుతుందన్నారు, అభివృద్ధి సృష్టికర్త చంద్రబాబు ప్రతి ఒక్కరూ మన ఇంటిని ఎలా శుభ్రం చేసుకుంటామో, అదే విధంగా మన చుట్టుపక్కల కూడా శుభ్రంగా పెట్టుకొని గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరారు, ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆరోజుల్లో చంద్రబాబు నాయుడు 2020 విజన్ పేరిట ప్రణాళికలు రూపొందించడం వలనే చంద్రబాబు ముందస్తు అవగాహన వలనే నేడు హైదరాబాద్ అంతా డెవలప్మెంట్ అయిందన్నారు, అదేవిధంగా స్వర్ణాంధ్ర 2047 విజన్ కార్యక్రమంలో భాగంగా గ్రామానికి గ్రామంలోని ప్రజలకు ఏమేమి కావాలనే ఉద్దేశంతో ప్రజల దగ్గర నుండే సర్వే ద్వారా తెలుసుకొని ప్రతి గ్రామం అభివృద్ధి చేసే విధంగా ప్రణాళికలు మన ముఖ్యమంత్రి చంద్రబాబు రూపొందిస్తున్నారన్నారు, అనంతరం వ్యవసాయ అధికారులతో కలిసి



పొలం పిలుస్తోంది విజన్ 2047 గోడపత్రాలను ఆవిష్కరించారు, అంబవరం గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసి పిల్లలకు నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు, అంగన్వాడి టీచర్లు ఆయాలు అందుబాటులో ఉండాలన్నారు, అనంతరం తోలగంగానపల్లి సచివాలయం దగ్గర కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అమ్మకు పేరుతో చెట్టు నాటిన ఎమ్మెల్యే, ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు లేబాక నాగేశ్వర్ రెడ్డి, ఎర్రమాచు రామ సుబ్బారెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ కృష్ణ కిషోర్, తహసీల్దార్ శ్రీవాణి, మండల పరిషత్ అధికారి జయశ్రీ, వల్లూరు సబ్ ఇన్స్పెక్టర్ సంజీవ రాయుడు, మండల కార్యనిర్వ కార్యదర్శి ఎల్లప్ప గారి రామచంద్రారెడ్డి, దిగువపల్లి టిడిపి నాయకులు సుధా మదన్మోహన్ రెడ్డి, సుధా రమణారెడ్డి, ఫైర్ శివారెడ్డి, కడప పార్లమెంట్ బీసీ కార్యదర్శి ఇరగనబోయిన హరికృష్ణ యాదవ్, కృష్ణారెడ్డి, రమణారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, గోటూరు టిడిపి నాయకుడు సునీల్ కుమార్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, ఇసుకపల్లి టిడిపి నాయకుడు వెంకటసుబ్బారెడ్డి, మండల టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షుడు మద్దూరి సురేష్, రాజేష్, సుమన్, సునీల్, వెంకటరమణ, మధుసూదన్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి సాయి జ్యోతి, ఎంఈఓ లీలమ్మ, ఎంఈఓ 2 విజయ రెడ్డి, ఏపీఎం శైలజా దేవి, మహిళ పోలీసులు, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

# ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం

(మొదటి పేజీ తరువాయి)

నియోజకవర్గం వేముల మండలంలోని గొల్లల గూడూరు గ్రామంలో నిర్వహించిన "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమంలో పెంచిన పింఛన్లు అన్న క్యాంటీన్ల పునఃప్రారంభం, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, మెగా డీఎస్సీ పై తొలి సంతకం వంటి పలు సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు తెలియపరచడం జరిగింది. పేదల ఆకలి తీర్చిన దేవుడు మన చంద్రన్న అని కొనియాడారు.పోయిన వైసీపీ ప్రభుత్వం లో ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లను కూల్చివేసి మూత వేసి ప్రజలకు నానా కష్టాలు తీసుకోవచ్చారు, కానీ మళ్ళీ మన చంద్రబాబు వచ్చిన వెంటనే పునఃప్రారంభం చేసి పేద ప్రజల ఆకలి తీర్చే దేవుడయ్యారు. ఈ కార్యక్రమంలో వేముల మండల కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి: ఎమ్మెల్యే



కమలాపురం మేజర్ న్యూస్: కమలాపురం నగర పంచాయతీ నందుగల ప్రభుత్వ ఆసుపత్రి నందు ఏర్పాటు చేసిన స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి మాట్లాడుతూ అన్ని రంగాలలో స్వచ్ఛత ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించాలి. మనందరికీ సేవలు అందిస్తున్న శానిటైజర్స్ వర్కర్స్ అందరికీ కూడా వారి హెల్త్ పైన శ్రద్ధ చూపి వారి కోసం ప్రోగ్రాం ఏర్పాటు చేయడం అభినందనీయం మన ప్రాంతంలో శుభ్రంగా ఉందంటే అది వారు చేసే పని యొక్క గొప్పతనమే వారి వల్లనే మనందరం ఆరోగ్యంగా తిరుగుతున్నాం. వారి కంటే ముందు మనము మన ఇంటిని ఎలా శుభ్రం చేసుకుంటామో అలాగే ఇంటి పరిసరాలు కూడా శుభ్రంగా చేసుకుంటే వారికి పని ఒత్తిడి తగ్గించవచ్చు. పారిశుద్ధ్య కార్మికులు ప్రతిరోజు ఉదయం సాయంత్రం మన వీధిలోకి వచ్చి ప్రతిరోజు వారు శుభ్రం చేస్తుంటారని వారు అలా చేయడం వలనే రోగాలు రాకుండా ఆరోగ్యంగా ఉంటున్నామని తెలిపారు. మనము మన ఇంటిలోని సేకరించిన చెత్త బయట వేయకుండా తడి చెత్త పొడి చెత్త వేరు చేసి నిలువ చేస్తే పారిశుద్ధ్య కార్మికులు కూడా వీలుగా ఉంటుందని వారు ఆ చెత్తను సేకరించినందుకు సులభం అవుతుంది. ఒక గంటలో ఒక వీధిలో చేసే పని గంటలోనే రెండు వీధులలో చేయచ్చని ఆయన తెలిపారు. మన ఆరోగ్యం కోసం ప్రతినిత్యం శ్రమ పడే కార్మికుల ఆరోగ్యం పైన కూడా శ్రద్ధ చూపాలన్నారు మన ఆరోగ్యం కాపాడేందుకు వారు అనారోగ్యంతో ఉన్నా కూడా పనులు చేస్తుంటారని అలాంటి సందర్భంలో బయట చెత్త వేసి రోత చేయకూడదని ఆయన తెలిపారు. పరిసరాలు అశుభ్రంగా ఉంటే దోమలు చేరి ఆ దోమలు ఇంట్లో చేరి మనపై దాడి చేయడం వలన అనారోగ్య పాలవుతున్నామని ప్రతి ఒక్కరూ తమ ఇంటితోపాటు ఇంటి పరిసర ప్రాంతాలు కూడా శుభ్రంగా ఉంచుకోవాలన్నారు ఇంటింటికి వచ్చి శుభ్రం చేయాలంటే వారికి కూడా కష్టంతో కూడుకున్న పని అని మన బాధ్యతను మనం నెరవేర్చినపుడు వారికి సహాయపడుతామన్నారు. మన పరిసర ప్రాంతాలు నీటుగా ఉంచుకుంటే గ్రామం నీటిగా ఉంటుందని అందరూ స్వచ్ఛత సేవాహి కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు కమలాపురం నగర పంచాయతీని పంచాయతీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తాజావుద్దీన్, ఇన్చార్జి కమిషనర్ చంద్రమోహన్, పవన్ కుమార్ ,రామ్మోహన్ సింధూయ, అతియఖాన్, టిడిపి నాయకులు ఖాదర్ భాష, రాఘవరెడ్డి గంగాధర్ రెడ్డి వాసుదేవ రెడ్డి దివాకర్ రెడ్డి కంకర సుబ్బారెడ్డి, ప్రసాద్ రెడ్డి, శివ శంకర్ యాదవ్, ప్రభాకర్ రెడ్డి, రెడ్డి కరీం,నబి, మెరిన్ తదితరులు పాల్గొన్నారు.

# 5 రూపాయలతో ప్రజల ఆకలి తీరుస్తున్న అన్న క్యాంటీన్

జమ్మలమడుగు రూరల్ మేజర్ న్యూస్: జమ్మలమడుగులో కొత్తగా ప్రారంభించిన టువంటి అన్న క్యాంటీన్ నందు ఉదయం టిఫిన్ మధ్యాహ్నం భోజనం రాత్రి భోజనం కేవలం ఐదు రూపాయలు కందించడంతో దుర ప్రాంతాల నుంచి ప్రయాణించేవారు ,వృద్ధులు అందరూ అన్న క్యాంటీన్లో భోజనం సదుపాయం అందించడం సంతోషాన్ని తెలియజేశారు. అన్న క్యాంటీన్ నిర్వహకులు హరే కృష్ణ మూమెంట్ చారిటబుల్ ఫౌండేషన్ కడప నిర్వాహకులు చిన్న ఓబులు ప్రజలకు అందించేటువంటి టిఫిన్, భోజనం నాణ్యతను పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. నాటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు గారి కల ను జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించి దిగ్విజయంగా నిర్వహించడం జరుగుతుందని హరే కృష్ణ మూమెంట్ చారిటబుల్ ఫౌండేషన్ కడప నిర్వాహకులు చిన్న ఓబులు పత్రిక ముఖంగా తెలియజేశారు.



# తప్పుడు కథనాలు సృష్టిస్తే సహించం

### – టిడిపి నేత రఘునాథ్ రెడ్డి

వేంపల్లె,మేజర్‌న్యూస్: తప్పుడు కథనాలతో వార్త ప్రచారాలు సృష్టిస్తే సహించబోమని టిడిపి నేత రఘునాథ్ రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ప్రజలకు చిన్న నష్టాన్ని కూడా కలిగించలేదన్నారు. గత పాలనలో జరిగినట్లు, ఎక్కడేకాని టిడిపి నాయకులు దౌర్జన్యాలకు పాల్పడడం లేదన్నారు. ఏదైన అలాంటివి జరిగింటే అది కేవలం టిడిపి, వైకాపా మధ్య జరిగింటాయే తప్ప ప్రజల మధ్య జరగలేదన్నారు. కొన్ని పత్రికల్లో వచ్చిన వార్తల మేరకు టిడిపి ఇంఛార్జి బిటెక్ రవి బంధు వర్గాలు మండలాల వారీగా పంచుకొని దోచుకుంటున్నట్లు రాయడం శోచనీయమన్నారు. వైకాపా అధినేత వైఎస్ జగన్, ఆ పార్టీ నేతలు సంపాదించుకున్నట్లు తామెక్కడా ఆస్తులు సంపాదించలేదన్నారు. తమ సొంత ఆస్తులు, మనుషులను పోగొట్టుకున్నామని ఆవేదన వెలిబుచ్చారు. తమ పార్టీకి సేవలందించిన కార్యకర్తల కోసం చిన్న చిన్న ఉద్యోగాలు, డీలర్షిప్, వాటర్ ప్లాంట్లు తప్పైనట్లు వార్తలు ప్రచురించడం సబబు కాదన్నారు. గత వైకాపా పాలనలో రాజ్యాంగాన్ని అపహాస్యం చేసినప్పుడు అధికారులు ఎందుకు చర్యలు తీసుకోలేదని విమర్శించారు. స్థానిక పాపాగ్ని నది నుండి ఇసుకను తరలిస్తుంటే అక్కడికి వెళ్లిన పాత్రికేయులపై కేసులు పెట్టి, వేధించిన విషయం వాస్తవం కాదా? అని ప్రశ్నించారు.



టిడిపి నాయకులపై అభండాలు వేసి, రాజకీయంగా దెబ్బతీయాలని చూస్తే ఊరుకునేది లేదన్నారు. ట్రిపుల్ ఐటీలో ఉన్న క్యాంటిన్లకు గడువు పూర్తైందని, ఈ విషయంపై ఖాళీ చేయమని అధికారులు నోటీసులు ఇచ్చారన్నారు. కేవలం తమ పార్టీకి చెందిన కార్యకర్తలు ఎప్పుడు ఖాళీ చేస్తారని అడిగేందుకు క్యాంటిన్ల వద్దకు వెళ్లారన్నారు. చిన్న చిన్న సంఘటనలు, పెద్ద సంఘటనలుగా వార్తల్లో ప్రచురించడం సమంజసం కాదన్నారు. గతంలో టిడిపి నాయకులపై దాడులు జరిగితే వైకాపా నాయకులపై ఒక్క కేసు కూడా పోలీసులు పెట్టలేదని, చిన్న సంఘటనకు టిడిపి కార్యకర్తలపై బెండోవర్ చేయడం శోచనీయమన్నారు. తాము ఎలాంటి తప్పు చేయలేదని, అలాచేస్తే రాజకీయాలకే దూరంగా ఉంటామన్నారు. పాత్రికేయులు కూడా ఏవరో ప్రభావితం చేస్తే తప్పుడు వార్తలు రాయవద్దన్నారు. టిడిపి నేతలు రామమునిరెడ్డి, మహమ్మద్ షబ్బీర్, బాలకృష్ణారెడ్డి, సుధాకర్ రెడ్డి, జబిబుల్లా, మహమ్మద్, వేమా కుమార్, డక్కారమేష్, శివకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు వైద్యపరీక్షలు

పోరుమామిళ్ల, మేజర్ న్యూస్ : పోరుమామిళ్ల మేజర్ గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు సోమవారం కడప ఉపాధి హామీ పీడీ విజయకుమార్ మరియు పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ ఆధ్వర్యంలో వైద్యులు కరిష్మా గ్రీన్ అంబాసిడర్లకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. మలేరియా టైఫాయిడ్ డెంగు జ్వరాలకు రక్త పరీక్షలు నిర్వహించి వైద్య సిబ్బంది పలు సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సచివాలయాల సిబ్బంది, సూపర్వైజర్ లు, హెల్త్ ఎడ్యుకేటర్ సాధు వెంకటేశ్వర్లు, ఏఎన్ఎంలు చామంతి , లక్ష్మీ రాజేశ్వరి ,ఎం ఎల్ హెచ్ పి లు, శ్రీ ప్రియ ,సుప్రియ తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాల స్థాయి నుంచే ప్రతిభ చూపాలి

## చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ గోడపత్రాలు విడుదల



వేంపల్లె,మేజర్‌న్యూస్: ప్రతి విద్యార్థి పాఠశాల స్థాయి నుంచే తమ ప్రతిభను చూపాలని శ్రీచైతన్య ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ బి.చక్రపాణిరెడ్డి అన్నారు. సోమవారం చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ గోడపత్రాలను ఆయన విడుదల చేశారు. అనంతరం మాట్లాడుతూ ఈనెల 25న జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ టాలెంట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 8,9,10 తరగతుల విద్యార్థులు పోటీల్లో పాల్గొని తమ గుర్తింపు సాధించాలన్నారు. పాఠశాల స్థాయి నుంచి మండల, జిల్లా, రాష్ట్ర స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా సభ్యులు బాలబయన్న, గంగాధర్ రెడ్డి, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి చెరుకూరు శ్రీనివాసులు పాల్గొన్నారు.

# బంగారు నగదు దుకాణంలో భారీ ఛోరీ



మైదుకూరు, మేజర్ న్యూస్: మైదుకూరు పట్టణం బద్వేలు రోడ్డులోని మిట్టా జువెలర్స్ దుకాణంలో భారీ ఛోరీ జరిగింది. ఆదివారం రాత్రి దుండగులు ఇంటి వెనుక వైపున మరుగు దొడ్డిని పగులగొట్టి ఇంటి లోపలికి ప్రవేశించి బంగారు, వెండి అపరిహించినట్లు మైదుకూరు పోలీసులు తెలిపారు. ఇంటి యజమాని రెండు రోజులుగా షాపును తెరవకపోవడంతో దుండగులు అదునుగా భావించి భారీ ఛోరీ చేసినట్లు తెలిసింది. దాదాపుగా ఒక కేజీ బంగారు, వెండి వస్తువులు దొంగలించినట్లు దుకాణా యజమాని ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. మైదుకూరు అర్బన్ సి.ఐ. హాసం, సిబ్బంది కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# ముగ్గురు జూదరులు అరెస్ట్

ముద్దనూరు, మేజర్‌న్యూస్: ముద్దనూరు మండలంలోని చెన్నారెడ్డి పల్లె గ్రామ సమీపంలో జూదమాడుతున్న ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు ముద్దనూరు ఎస్సై మైనుద్దీన్ తెలిపారు. వీరి వద్ద నుంచి రెండు రూ. 2900 నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అలాగే వీరి వద్ద నుంచి 52 పేక ముక్కలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్టు తెలిపారు.

# క్రీడల్లో ముద్దనూరును అగ్రస్థానంలో నిలపండి

## ఎస్సై మైనుద్దీన్



ముద్దనూరు మేజర్‌న్యూస్: ముద్దనూరు క్రీడాకారులు క్రీడల్లో మంచి ప్రతిభ కనపరచి, గెలుపును దక్కించుకొని క్రీడల్లో ముద్దనూరును అగ్రస్థానంలో నిలపాలని ముద్దనూరు ఎస్సై మైనుద్దీన్ తెలిపారు.ముద్దనూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్రీడా పోటీలు జరుగుతున్న విషయం తెలిసిందే. అయితే రెండో రోజు జరిగే క్రీడా పోటీల కార్యక్రమానికి ముద్దనూరు ఎస్సై మైనుద్దీన్ హాజరై క్రీడాకారులకు మనో ధైర్యాన్ని అందించారు. అలాగే, విద్యార్థులు క్రీడల్లో బాగా రాణించాలన్న ఆకాంక్షను ముద్దనూరు బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, రాజబాబు వ్యక్తపరచారు ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయ కోఆర్డినేటర్ మాధవరెడ్డి, ఇతర ఉపాధ్యాయులు, తదితరులు, పాల్గొన్నట్లు తెలిపారు.

# ఆటో కార్మికుల సమస్యల పరిష్కరించాలి

## ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి ఏఐటీయూసీ డిమాండ్



గోపవరం, మేజర్‌న్యూస్:ఆటో కార్మికుల సమస్యల పరిష్కరించి బద్వేల్ పట్టణంలో ఆటో స్టాండ్లను ఏర్పాటు చేయాలని కోరుతూ ఏఐటీయూసీ బద్వేల్ పట్టణ సమితి ఆధ్వర్యంలో ఆటో కార్మికులతో ఆటో స్టాండ్ దగ్గర సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి సిపిఐ బద్వేల్ పట్టణ కార్యదర్శి పి బాలు ఏఐటియుసి ఏరియా ప్రధాన కార్యదర్శి పివి రమణ మాట్లాడుతూ బద్వేల్ పట్టణంలో ఉన్నటువంటి నాలుగు రోడ్ల సెంటర్లో మరియు సిద్ధవటం రోడ్డు పోరుమామిళ్ల రోడ్డు మైదుకూరు రోడ్డు నెల్లూరు రోడ్డు నందు పక్కా స్టాండ్లను కేటాయించాలని వారికి అక్కడ తాగునీరు సౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేశారు అలాగే ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి వాళ్ళ యొక్క వయసు నిండిన తర్వాత వారి కుటుంబాలు రోడ్డున పడకుండా ఆ సంక్షేమ బోర్డు ద్వారా వచ్చే నిధులను అనుభవించడానికి అవకాశం కల్పించాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంతేకాకుండా వారికి పక్కా గృహాలు ఇప్పించి వారిని ఆదుకోవాలని అతి దుర్భరమైన జీవితాలను జీవిస్తున్నారని వారి జీవితాలకు వెలుగు చూపించాలని కోరారు ఈ సమావేశంలో ఏఐటియుసి బద్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఇర్ల నాగేష్ ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు నాగేంద్ర గోపాల్ చిన్న మిగతా కార్మికులు పాల్గొన్నారు.

# నాడు నేడు పనులు విషయంలో ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యానికి విద్యార్థులు బలి కావాలా:ఎస్ఎఫ్ఐ



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్: నాడు నేడు పనుల విషయంలో ఎన్నో అవకతవకలు జరిగినప్పటికీ కొన్ని ప్రాంతాల్లో అయితే పూర్తి నిర్లక్ష్య వైఖరిని ప్రభుత్వ అధికారులు వెళ్ళబిచ్చుతున్నారు. ఇందులో భాగంగా బ్రహ్మంగారిమఠం మండలంలోని నరసనపల్లె గ్రామం ఎంపీపీ పాఠశాల నందు అర్ధాంతరంగా ఆగిపోయిన నాడు నేడు పనుల వలన అక్కడ విద్యార్థులు ఎంతగానో ఇబ్బంది పడుతున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎర్రంపల్లిఅజయ్ అన్నారు. నాడు నేడు పనుల పేరుతో అనేక పాఠశాలలో పనులు నిర్ధాక్షణంగా ఆగిపోవడం జరిగింది ,అదేవిధంగా నరసనపల్లి గ్రామంలో అయితే ఉన్నటువంటి ప్రహరీ గోడను కూడా పగలగొట్టారు, కానీ ఇంతవరకు ప్రహరీ గోడను నిర్మించడంలో కాంట్రాక్ట్ నిర్లక్ష్యం కావచ్చు ,అధికారులు నిర్లక్ష్యం కావచ్చు ,కానీ అక్కడ విద్యార్థులు ఎంతగానో ఇబ్బంది పడుతున్నారని వారు అన్నారు ప్రహరీ గోడ లేకపోవడం వలన వర్షం పడితే అక్కడ బయట రోడ్ల మీద ఉండే వర్షం నీరు కూడా స్కూల్ ఆవరణంలోకి వస్తున్నాయి దాని వలన పిల్లలకు రక్షణ లేకుండా పోయింది ఆ నీటిలో దోమలు పలు విధాల పురుగులు చేరి విద్యార్థులకు హాని కలిగించే అవకాశం ఉంది. అదేవిధంగా సమీపంలో మెయిన్ రోడ్డు ఉండడం వలన పొరపాటున పిల్లలు రోడ్డు మీదకి గాని వస్తే ఏదైనా జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని వారన్నారు. కాబట్టి ఇప్పుడు అధికా రంలోకి వచ్చిన ఎన్డిఏ ప్రభుత్వము అయినా స్పందించి పిల్లల జీవితాలను దృష్టిలో పెట్టుకొని నాడు నేడు పనులు పూర్తి అయ్యేలా చేయాలని ఎస్ఎఫ్ఐగా డిమాండ్ చేస్తున్నా రని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల సహాయ కార్యదర్శి అరవింద్ కమిటీ సభ్యుడు దేవా తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక టిప్పర్ పట్టివేత

## సిఐ సురేష్ రెడ్డి



వేంపల్లె, మేజర్‌న్యూస్: స్థానిక పాపాగ్ని నది నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న టిప్పర్‌ను పట్టుకున్నట్లు వేంపల్లె సిఐ సురేష్ రెడ్డి వెల్లడించారు. సోమవారం తెల్లవారుజామున అందిన సమాచారం మేరకు సిఐతో పాటు సిబ్బంది అక్రమ ఇసుకపై దాడులు చేశారు. దీంతో అక్రమ ఇసుక రవాణా చేస్తున్న టిప్పర్ ని పట్టుకుని, స్టేషన్ కి తరలించినట్లు సిఐ తెలిపారు. అలాగే కేసు నమోదు చేసినట్లు వివరాలు వెల్లడించారు. అక్రమ ఇసుక తరలింపుపై గట్టి నిఘా ఉంచామని సిఐ సురేష్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తిరుపాల్ నాయక్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

### తగు జాగ్రత్తలు తీసుకోవాలి..

ఇటీవల జిల్లాలోని పలుచోట్ల దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో వేంపల్లె పట్టణ ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సిఐ సూచించారు. సోమవారం సిఐ ఆదేశాల మేరకు పట్టణ, శివారు ప్రాంతాల్లోని ప్రజలకు పలు జాగ్రత్తలకు సంబంధించిన నోటీసు పత్రాలను పోలీసులు పంపిణీ చేశారు. ఇంట్లో ఉన్న విలువైన బంగారు, వెండి వస్తువులు, నగదును బ్యాంకులో బధ్రపరుచుకోవాలన్నారు. అలాగే తమ ఇళ్ల ప్రాంతాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ముఖ్యంగా తమ ఇంటి నుంచి ఎక్కడికైన ఎక్కువ రోజులు వెళ్ళవలసి వస్తే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

# 8 మందిపై బైండోవర్ కేసులు నమోదు

## ఆర్కేవ్యాలీ సిఐ నాగరాజు

వేంపల్లె మేజర్‌న్యూస్: 8 మంది టిడిపి నాయకులపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు ఆర్కేవ్యాలీ సీఐ నాగరాజు వెల్లడించారు. గత శనివారం ఎటువంటి అనుమతులు లేకుండా ఇడుపులపాయ ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ క్యాంపస్ లోనికి టిడిపి కార్యకర్తలు మూడు వాహనాల్లో వెళ్లి అక్కడ ఉన్న క్యాంటీన్, సూపర్ మార్కెట్ల యజమానులతో దురుసుగా ప్రవర్తించడంతో కేసులు నమోదు చేసినట్లు సిఐ వివరాలు వెల్లడించారు. క్యాంపస్ లోకి అనుమతి లేకుండా ఎవరు కూడా లోనికి రాకూడదని హెచ్చరించారు. ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా ముందస్తు చర్యగా కేసులు నమోదు చేశామన్నారు. అలాగే క్యాంపస్ ప్రధాన ద్వారం నుండి కొత్త వ్యక్తులు లోనికి వచ్చినట్లేయితే, సెక్యూరిటీ సిబ్బంది పోలీసుల దృష్టికి తీసుకురావాలని హెచ్చరించారు.

# టిడిపి పాలనలో ఇది మంచి ప్రభుత్వం



లింగాల మేజర్ న్యూస్: లింగాల మండలంలోని పెద్ద కుడాల గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా లింగాల మండల కన్వీనర్ విశ్వనాథరెడ్డి మాట్లాడుతూ ఎన్డీఏ పాలనలో సీఎం చంద్రబాబు నాయుడు అనేక పథకాలతో ప్రజలతో ఇది మంచి ప్రభుత్వం అనేలా నిరూపించారన్నారు. మండల నాయకులు దేవి రెడ్డి సంజీవరెడ్డి మాట్లాడుతూ పులివెందుల ఇన్చార్జి బీటెక్ రవి ఆధ్వర్యంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడిన వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా దుష్ట పాలన పోయి ప్రజా పాలన కొనసాగుతుందని ఆయన అన్నారు. మునుముందు పథకాలు ఎన్నో ఉన్నాయి ఆ పథకాలన్నీ అమలు చేసిన తర్వాత ఇది ఇంకా మంచి ప్రభుత్వం అనేలా నిరూపించేలా చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో లింగాల మండల ప్రత్యేక అధికారి, మురళీమోహన్ రెడ్డి, మండల తాసిల్దార్ ఈశ్వరయ్య, ఎంపీడీవో లోకేశ్వరరావు, పశువుల డాక్టర్ మంగేష్, పంచాయతీ సెక్రెటరీ సురేష్, టిడిపి నాయకులు రాఘవరెడ్డి,రవీందర్ నాథ్ రెడ్డి,చిన్న వెంకట్ రెడ్డి, లింగాల మండలం అన్ని గ్రామాల,నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# భారతీయుల్లో ఉద్యమస్ఫూర్తిని నింపిన భగత్ సింగ్

## - విజయ భారతి హైస్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.సేతు



మదనపల్లె,మేజర్ న్యూస్ : ఈనెల 28వ తేదీన ఎస్.వి. యూనివర్సిటీలో నిర్వహించతలపెట్టిన భగత్ సింగ్ 117వ జయంతి వేడుకలను జయప్రదం చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్స్ జేఏసీ నిర్వహిస్తున్న కార్యక్రమానికి సంబంధించి సోమవారం విజయ భారతి విద్యాసంస్థల నందు భగత్‌సింగ్ జయంతి వేడుకల గోడ పత్రికలను పాఠశాల అధినేత డాక్టర్ ఎన్.సేతు,అప్పుస్వామి జిల్లా అధ్యక్షులు రఘునాథ రెడ్డి,సభ్యులు కేశవరెడ్డి, రాటకొండ రమేష్, వెంకటేష్ ,ట్రెజరర్ కృష్ణప్ప, ప్రైవేట్ టీచర్స్ యూనియన్ నాయకులు మల్లికార్జున, జూనియర్ కళాశాల కిరణ్,ఏపీఎస్ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి ఉత్తన్న, జిల్లా అధ్యక్షులు గంగరాజు, మొహ్సిన్,షాఫాన్, ఇర్ఫాన్ ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ ఎన్.సేతు మాట్లాడుతూ 200 సంవత్సరాలు భారతదేశాన్ని పరిపాలించిన బ్రిటీష్ వారిపై మా దేశాన్ని మాకివ్వండి మాకు స్వాతంత్ర్యం కావాలని నినదిస్తూ స్వాతంత్ర్యం కొరకు ఉరికంబాన్ని ముద్దాడిన యువకుడి త్యాగాన్ని గుర్తు చేసుకోవడమే కాక ఇలాంటి మహానుభావుల చరిత్రలను పాఠ్యాంశాలుగా సిలబస్ నందు పొందు పరచాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.దేశం కొరకు ప్రాణాలర్పించిన వారిని గుర్తు చేసుకోవడంలో ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్స్ జేఏసీ ఎప్పుడూ ముందు వరసలో ఉంటుందని కొనియాడారు.

# యర్రపు రెడ్డి శరత్ గిరి రెడ్డి ఆధ్వర్యంలో దంత వైద్య శిబిరం ఏర్పాటు



సుండుపల్లె మేజర్ న్యూస్ అన్న మయ్య జిల్లా టి సుండుపల్లి మండలం దిగువ గుల్లావాండ్ల పల్లి ప్రాథమిక పాఠశాల నందు, గుల్లవాళ్ళపల్లి అంగన్వాడి కేంద్రం నందు, వెంగమా రాజుగారిపల్లి ఎంపీపీ పాఠశాల నందు శరత్ గిరి రెడ్డి ఆధ్వర్యంలో దంత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా యర్రపు రెడ్డి శరత్ గిరి రెడ్డి మాట్లాడుతూ నా తల్లి మాజీ సర్పంచ్ యర్రపురెడ్డి నిర్మలమ్మ జ్ఞాపకార్థంవిద్యార్థులకు దంత వైద్య శిబిరం ఏర్పాటు చేశామని ఇలాంటి కార్యక్రమాలు చేయడం సంతోషంగా ఉందని ప్రతి విద్యార్థులు దంత వైద్య శిబిరంలో పాల్గొని సమస్యకు తగ్గట్టుగా పరిష్కారం చేసి పిల్లలకు టూత్ బ్రష్‌లు టూత్ పేస్ట్ లు అందజేస్తున్నట్టుగా తెలిపారు. దంత వైద్య నిపుణులు జి మౌనిక కూడా ఇలాంటి కార్యక్రమాలు పాల్గొనడం ఎంతో సంతోషకరమైన విషయం అని అన్నారు. వైద్య శిబిర కార్యక్రమంలో పాల్గొన్న మండల ఎంఈఓ రవి నాయక్ దిగువ గుల్లా వాండ్ల పల్లి ప్రాథమిక పాఠశాల చైర్మన్ రాసరాయుడు,మెడికల్ షాప్ రమేష్, ప్రధాన ఉపాధ్యాయులు కృష్ణవేణి ఉపాధ్యాయులు పార్వతమ్మ రేణుకా దేవి వెంగమారాజుగారిపల్లి ప్రాథనోపాధ్యాడు వై శ్రీధర్ రెడ్డి పి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

# అన్నమాచార్య యూనివర్సిటీలో వ్యక్తిత్వ వికాస కార్యక్రమం





రాజంపేట రూరల్, మేజర్ న్యూస్ రాజంపేట అన్నమాచార్య యూనివర్సిటీలో 2024వ సంవత్సరంలో బిటెక్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై సోమవారం సినిమా హీరో, టీవీ యాక్టర్, డైరెక్టర్, పర్సనాల్టీ డెవలప్మెంట్ ట్రైనర్ కెవి ప్రదీప్ చే వ్యక్తిత్వ వికాసం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు తమ మనస్సును లగ్నం చేసుకొని వారిలో ఉన్న సృజనాత్మకతను, నైపుణ్యతను మెరుగుపరుచుకోవడానికి ఉపయోగపడే పద్ధతులు గురించి క్షుణ్ణంగా విశదీకరించారు. స్వాట్ అనాలసిస్ మీద విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థి దశలో జ్ఞానం పెంపొందించుకుంటే అది భవిష్యత్తులో ఉపయోగపడుతుందని విద్యార్థులకు సూచించారు. మనిషి మెదడులో అంతులోని సమాచారం నిల్వ ఉంచుకోవచ్చని, ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గ్రహించుకోవాలన్నారు. విద్యార్థులకు ఉండాల్సిన లక్షణాలను, లక్ష్యాలను, జీవితంలో ఎదగాల్సిన ఎత్తులు, వివిధ ఛలోక్తులు గురించి కథలు, వ్యక్తిగత అనుభవాలు ద్వారా విద్యార్థులను ఉత్తేజపరిచి ఆలోచింపజేశారు. ప్రస్తుత తరం వారికి కొత్తదనం, వారిపై వారికి నమ్మకం, ఏకాగ్రత, నాయకత్వ లక్షణాలు, వాక్ చాతుర్యత వంటి ఆవశ్యకతను గురించి వివరించారు. నవ్వుతూ, నవ్విస్తూ విద్యార్థులను తమ భవిష్యత్తు కార్యాచరణ పట్ల ఆలోచింపజేశారు. నేర్పరితనం, వైఖరి అనేవి ప్రతి మనిషి జీవితంలో వారి ఎదుగుదలకు తోడ్పడతాయని పేర్కొన్నారు. అనంతరం యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ చొప్పా గంగిరెడ్డి మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులకు ఇలాంటి వినూత్నమైన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థులు సమాజంలో ఎలా మెదగాల అనే విషయాలు తెలుస్తాయన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ఎంవి నారాయణ మాట్లాడుతూ తమ కళాశాలను ఎంచుకున్నటువంటి బిటెక్ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి, యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎన్ మల్లికార్జున రావు, డాక్టర్ ఎం సుబ్బారావు, డీన్ ఆఫ్ స్టూడెంట్ వెల్ఫేర్, వివిధ విభాగాధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అన్నమయ్య జిల్లాలో 'రియల్' మాయ

(మొదటి పేజీ తరువాయి)

దృష్టి సారించే అంత అవసరం వారికి లేకపోవడమో లేక రియల్ దండాలు వీరికి కూడా వాటా ఉందో తెలియదు కానీ ప్రస్తుతం ఎక్కడ చూసినా రియల్ ఎస్టేట్ పేరుతో నిబంధనలకు విరుద్ధంగా వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. మరి అధికారులు నిబంధనల మేర వ్యవహరిస్తారా అనే అనుమానాలు అనేకమందికి కలుగుతున్నాయి.

**రాజంపేటలో డీకేటి కుంటలు మాయం..**

పార్లమెంట్ కేంద్రమైన రాజంపేటలో భూమికి రెక్కలు వచ్చాయి. అది ఎంతలా అంటే పెద్ద పెద్ద నగరాలను తలదన్నెలా ఇక్కడ భూమి రేట్లు ఆకాశాన్ని అంటుతున్నాయి. ఇదే అదనుగా చాలామంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు భూమిని ప్లాట్లుగా చేసి వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. మరికొందరైతే తమ అతి తెలివిని వినియోగించి టీకేటీ భూములను, కుంటలను కూడా కూడా చాలా చేసి ప్లాట్లుగా మలచి బాగానే వెనకేసుకున్నట్లు పలువురు రాజంపేట ప్రజలకు కోడైకూస్తున్నారు. ఈ విషయంలో సదరు వ్యక్తికి రెవిన్యూ శాఖలోని ముఖ్య అధికారి, అలాగే రిజిస్ట్రేషన్ శాఖలో మరో ముఖ్య అధికారి సంపూర్ణ మద్దతు అందిస్తుండడంతో గుట్టు చప్పుడు కాకుండానే అనేక లేఅవుట్లు క్రయవిక్రాయాలు జరిగాయి. మరి రాజంపేట కి ఆదుకునే ఉన్న ఈ రియల్ దందాలో ఇన్ని మాయలు ఉంటే మరి అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదనీ పలువురు ప్రశ్నిస్తున్నారు. రాజంపేట లోని అన్ని లేఅవుట్లపై ప్రత్యేక దృష్టి సారించి వారు లేఅవుట్లు వేసిన భూములను పరిశీలిస్తే భారీగా అవినీతి రియల్ దందా బయటపడే అవకాశం మెండుగా ఉందని పలువురు కోరుతున్నారు.

**రాయచోటి, మదనపల్లిలో ఇదే తంతు**

జిల్లా కేంద్రమైనప్పటినుండి రాయచోటి పట్టణ శివారులలో రియల్ దందా జోరు అందుకుంది. ఆ జోరు ఎంతలా ఉందంటే ఖాళీ స్థలం కనిపిస్తే చాలు కబ్జా చేసే అంతలా పరిస్థితి తయారయింది. వైసిపి హయాంలో వాగు వంక ప్రభుత్వ భూమి అని తేడా లేకుండా ఎక్కడపడితే అక్కడ రియల్ దందాలు కొనసాగించారు. అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ వారు ప్రతి లేఅవుట్ ను పరిశీలిస్తే మాత్రం భారీగా అవినీతి బయటపడే అవకాశం ఉందని, రాయచోటి తో పాటు మదనపల్లిలో కూడా విలువైన భూములు అన్యాక్రాంతమై రియల్ జోరులో కొట్టుకుపోయాయి. మరి ఒక వ్యాపారం చేయాలంటే ఉండాల్సిన నిబంధనలు, అనుమతులు లేకుండానే విచ్చలవిడిగా రియల్ ఎస్టేట్ వ్యాపారాల కొనసాగిస్తున్న వారిపై కట్టి చర్యలు తీసుకోవాలని, అలా తీసుకోకపోతే అమ్మిన వారు బాగానే ఉంటారని కొన్న వారు మాత్రం రోడ్డు మీద పడాల్సి వస్తుందని పలువురు తెలియజేస్తున్నారు.

# ఇంటింటా మన ప్రభుత్వం మంచి ప్రభుత్వ కార్యక్రమం



సుండుపల్లె మేజర్ న్యూస్ సుండుపల్లి మండలం ఎగువ ఈడిగి పల్లి నందు మన ప్రభుత్వం మంచి ప్రభుత్వ కార్యక్రమాన్ని యర్రపురెడ్డి శరత్‌గిరిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యంగా రాష్ట్రంలో వంద రోజులు పరిపాలన పూర్తయిన సందర్భంగా ప్రతి ఇంటికి తిరిగి ఇది మంచి ప్రభుత్వం కార్య క్రమాన్ని నిర్వహించడం జరిగిందని వంద రోజులలోనే ప్రజలకు ఎండిఏ కూటమి ప్రభుత్వం ద్వారా ఎంతో మేలు జరిగిందని అన్నారు. కార్యక్రమంలోటీడీపీ మండల ప్రధాన కార్యదర్శి ప్రసాద్ రాజు,టిడిపి నాయకులు రెడ్డయ్య, సుబ్బరామయ్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

## పేదల కడుపు నింపాలన్నదే కూటమి ప్రభుత్వ ధ్యేయం

రాయచోటి, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో ఎవరు ఆకలితో అలమటించకుండా పేదల కడుపు నింపాలనదే ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశమని టిడిపి రాష్ట్ర కార్యదర్శి ముస్తాక్ హుస్సేన్ పేర్కొన్నారు. సోమవారం రాయచోటి పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ నందు నూతనంగా ఏర్పాటుచేసిన అన్నా క్యాంటీన్ ను ప్రారంభ అనంతరం పేద ప్రజలకుభోజనం వడ్డించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద ప్రజల ఆకలి తీర్చడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారం తిరిగి అన్నా క్యాంటీన్లు ప్రారంభించడం జరిగిందన్నారు. గతంలో అన్న క్యాంటీన్లకు ఎంతో ప్రాముఖ్యత ఉండేదని అలాంటి అన్న క్యాంటీన్లను గత ప్రభుత్వం తీసివేయడం జరిగిందన్నారు.

# స్వచ్ఛతాహి సేవతో గ్రామ సీమలు అభివృద్ధి

## మెడికల్ ఆఫీసర్ వెంకట్రామయ్య



తంబల్లపల్లి , మేజర్ న్యూస్ తంబళ్లపల్లె మండలంలో ఎంతో ఉన్నత ఆశయంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో మారుమూల గ్రామాలలో మౌలిక సదుపాయాలు మెరుగుపడి పారిశుధ్యం, తాగునీరు, వైద్యం అందరి భాగస్వామ్యం తో ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని మెడికల్ ఆఫీసర్ వెంకట్రామయ్య కోరారు. కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో సుమారు 250 మంది రోగులకు మదనపల్లి కు చెందిన ప్రముఖ వైద్య నిపుణులు, స్థానిక డాక్టర్లు పలు రకాల వ్యాధులకు చికిత్సలు చేసి మందులు పంపిణీ చేసినట్లు చెప్పారు. స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో పారిశుధ్యం, తాగునీరు, మౌలిక సదుపాయాలు, వైద్యం ప్రధానాంశాలని వీటి పర్యవేక్షణ పై అధికారులు, అధికార పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు అందిస్తున్న సహకారం హర్షనీయమన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, మండల ఉపాధ్య క్షుడు కృష్ణమూర్తి నాయుడు, పురుషోత్తం, సూపర్ మార్కెట్ మంజునాథ్, మహిళా నాయకురాలు సిద్ధమ్మ, ఉత్తమ రెడ్డి, సామిరెడ్డి, నరసింహులు, ధనశేఖర్, ఆదిరెడ్డి, రెడ్డప్ప, మండల సమైక్య అధ్యక్షురాలు రామలక్ష్మమ్మ, నరసింహులు, వికలాంగుల సంఘం అధ్యక్షుడు రామాంజులు, శ్రీనివాసులు, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# పేదల కడుపు నింపాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)



తిరిగి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అన్న క్యాంటీన్ ప్రారంభించి పేదలు, కూలీల కడుపు నింపడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలి విడతలో 100 క్యాంటీన్లను ప్రారంభించడం జరిగిందని రెండో విడతలో రాష్ట్రవ్యాప్తంగా 75 అన్న క్యాంటీన్లను ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ క్యాంటీన్లలో రూ.5కే ఉదయం ఇడ్లీ, పూరి, ఉప్మా, పొంగల్, చట్నీ, సాంబార్, లంచ్- డిన్నర్‌లో అన్నం, కూర, పప్పు, సాంబార్, పెరుగు, పచ్చడి ఇస్తారన్నారు. దినసరి కూలీలు, పరిశ్రమలలో పనిచే వారికి అనుగుణంగా రూ.5 లకే రుచికరమైన బోజనం పెట్టడం ప్రతి ఒక్కరు గర్వించదగ్గ విషయమహాన్నారు.ప్రతి క్యాంటీన్ వద్ద పూటకి 400 మందికి, రోజుకి 1200 మందికి టిఫిన్, మద్యాహ్నం రాత్రి పూట భోజనం ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేద ప్రజలు ఎవరు ఆకలితో పస్తులు ఉండకూడదనే ముఖ్య ఉద్దేశంతో తిరిగి అన్న క్యాంటీన్లను ప్రారంభించడం జరిగిందని దీంతో ప్రతి పేదవాడు మూడు పూటలా భోజనం చేసి సుఖ సంతోషా లతో జీవిస్తారన్నారు. ఇకనుంచి రాష్ట్రంలో ఎక్కడ కూడా ఆకలి కేకలనేటివి ఉండ వన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, మున్సిపల్ కమిషనర్, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# మదనపల్లె సమ్మర్ స్టోరేజ్‌ను త్వరితగతిన పూర్తి చేస్తాం

## హంద్రీ-నీవాతో ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తాం

## మంత్రి నిమ్మల రామానాయుడు



మదనపల్లె,మేజర్ న్యూస్ : రాయలసీమను రతనాల సీమగా మార్చడమే టిడిపి ధ్యేయమని అందుకు అనుగుణంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పనిచేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు.సమ్మర్ స్టోరేజ్ పనులను పరిశీలించేందుకు సోమవారం మంత్రి మదనపల్లెకు వచ్చారు.స్థానిక ఎమ్మెల్యే షాజహాన్ బాషా,రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు,పలువురు టిడిపి నాయకులు మంత్రికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్, ఎమ్మెల్యే, నీటిపారుదల శాఖ ఇంజనీర్లతో కలిసి చిప్పిలి వద్ద ఉన్న సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ పనులను, మ్యాపును పరిశీలించారు. పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు మంత్రి ఆదేశాలు ఇచ్చారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నీటి పారుదలశాఖకు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నారన్నారు.టిడిపి అధికారం చేపట్టిన 2014 2019లో హంద్రీ-నీవా కాలువ పనులను 90 శాతం పూర్తి చేస్తే ఆ తరువాత అధికారం చేపట్టిన వైసీపీ ప్రాజెక్టులను పూర్తిగా నిర్వీర్యం చేసిందని మండిపడ్డారు. హంద్రీ - నీవా ద్వారా 3850 క్యూసెక్కుల నీటి సరఫరాకు ప్రణాళిక రచించి 90 శాతం పనులను ఆనాటి టిడిపి పూర్తి చేస్తే మిగిలిన 10 శాతం పనులను వైసీపీ పూర్తి చేయకపోవడంతో కాలువల్లో చుక్క నీరు లేకుండా పోయిందని విమర్శించారు. మదనపల్లెలో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ పనులు 2014-19లో 90 నుంచి 95% పూర్తయితే కనీసం మిగిలి ఉన్న ఆ ఐదు నుంచి పది శాతం పనులు కూడా పూర్తి చేయకపోగా ఇక్కడ విధ్వంసం సృష్టించారని మండిపడ్డారు. సమ్మర్ స్టోరేజ్ వద్ద ఇసుకను దోపిడీ చేశారని ఎక్కడపడితే అక్కడ ఇష్టారాజ్యంగా తవ్వేసి దోచుకున్నారని తెలిపారు. ఇసుకను పూర్తిగా తోడెయ్యడంతో వర్షాధారం ద్వారా వచ్చే నీళ్ళు నిల్వ లేకుండా అడుగంటి పోవడం,లీకేజీ కావడం వంటివి జరుగుతాయన్నారు. పరిపాలన దక్షత కలిగిన చంద్రబాబు నాయుడు వీటన్నిటిని అధిగమించి వచ్చే సీజన్ కల్లా హంద్రీ-నీవా కాలువను పూర్తిస్థాయిలో పారించి ప్రజలకు తాగునీరు సాగునీరు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు, టిడిపి నాయకులు ఎస్.ఎ.మస్తాన్, యాలగిరి దొరస్వామి నాయుడు,పచ్చిపాల రామకృష్ణ ఆచారి,జేసీబి మధుసూదన్ రెడ్డి,జీసిబి వేణు,సంఘం శ్రీనివాసులు బ్రదర్స్,మాజీ కౌన్సిలర్లు తలారి రాధమ్మ,పులి మహాలక్ష్మి, నవీన్ చౌదరి,వరుణ్ తేజ, సంగం శ్రీనివాసులు, జనసేన నాయకులు జంగాల శివరామ్, బొమ్మిశెట్టి పురుషోత్తం, యర్రబెల్లి వెంకటరమణారెడ్డి, డ్యాన్స్ రెడ్డెప్ప, దేవరింటి శ్రీనివాసులు, బిజెపి నాయకులు బండి ఆనంద్, జర్మన్ రాజు, నిరంజన్ నాని,బీదం గురునాథ్ యాదవ్, చెంద్రాయుడు, కత్తి లక్ష్మన్న, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ దీక్షకు మద్దతుగా ఎమ్మెల్యే అరవ శ్రీధర్ దీక్ష



రైల్వే కోడూరు మేజర్ న్యూస్ ఇటీవల తిరుమల వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారి ప్రసాదం అపవిత్రం కావడంతో జనసేన అధ్యక్షుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్వామివారి మాలధారణ వేసిన విషయం విధితమే, ఈ నేపథ్యంలో రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ సోమవారం తెల్లవారుజామునే రైల్వేకోడూరు పట్టణంలోని టోల్గేట్ వద్ద ఉన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో మాలాధారణ చేసి దీక్ష పూనారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్ మాట్లాడుతూ తమ నాయకుడు పవన్ కళ్యాణ్ చేపట్టిన దీక్షకు మద్దతుగా తాను కూడా 11 రోజులు దీక్షలో పాల్గొంటారని ఆయన అన్నారు. లోక కళ్యాణం కోసం వెంకటేశ్వర స్వామి ని వైసిపి నాయకులు అపవిత్రత చేయడం నీచమైన వ్యవహారం అని దీనిని కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామి అగ్రహానికి గురవుతారని ఎమ్మెల్యే అరవ శ్రీధర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకుడు తాతంశెట్టి నాగేంద్ర, అర్చకులు సుదర్శన శర్మ, అరవ గంగయ్య, భక్తులు పాల్గొన్నారు.

# అగ్రనాయకులపై సుగవాసి తిరుగుబాటు

## మంత్రి అవినీతిని ప్రోత్సహిస్తున్నారని ఆగ్రహం ...అధికారులపైనా విసుర్లు

## వైకాపా నాయకులతో మంత్రి కుమ్మక్కు అయ్యారంటూ ఆరోపణలు

సుండుపల్లి, మేజర్ న్యూస్ టి. సుండుపల్లి మండలం సొంటవారిపల్లి గ్రామపంచాయతీ గుండ్లపల్లిలో ఇది మంచి ప్రభుత్వం సభలో టిడిపి రాజంపేట తేదేపా అభ్యర్థి సుగవాసి సుబ్రహ్మణ్యం టిడిపి అగ్రానాయకులు అయిన మంత్రి మండిపల్లి, ఎమ్మెల్సీ రాం భూపాల్ రెడ్డి, జిల్లా స్థాయి అధికారులు మండల స్థాయి అధికారులపై ఘాటు విమర్శలు చేస్తూ సంచలన వ్యాఖ్యలు చేశారు. సుండుపల్లిలో టిప్పర్లతో మట్టి తోలిస్తున్న వారికి అండగా ఉన్నది మినిస్టర్ కాదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డిని టార్గెట్ చేస్తూ**

టిడిపి నేతలను ఏ మాత్రం మినిస్టర్ పట్టించుకోవడం లేదని, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఎంత అవినీతి చేస్తున్నారో నాకు తెలుసని, రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో లింకులు ఉన్నవారిని ప్రోత్సహిస్తున్నారని, నేను ఒక ఇన్చార్జిగా ఉండి నేను కలెక్టర్‌ని వినతిపత్రం ఇస్తే చర్యలు ఎందుకు తీసుకోలేదనీ ఆగ్రహం వ్యక్తం చేశారు.

**తాము ఓట్లు వేస్తే మండిపల్లి విజయం సాధించారని**

సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి మంత్రి మండిపల్లిపై విచారణ చేయిస్తానని,చంద్రన్న ఆశయాలకు మండపల్లి రాంప్రసాద్ రెడ్డే తూట్లు పొడుస్తున్నారని, మినిస్టర్‌గా ఉండి తెలుగుదేశం పార్టీకి చెడ్డ పేరు తీస్తున్నది రాంప్రసాద్ రెడ్డి పై నారా లోకేష్, సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకునేలా మాట్లాడుతానని సుగువాసి తెలియజేశారు. ఎమ్మెల్సీ రాంభూపాల్ రెడ్డికి, అధికారులకు ఏం హక్కు ఉందని పెత్తనం చేస్తున్నారని, మండలంలోని అధికారులు కూడా అవినీతికి పాల్పడుతూ మంత్రి అండదనాలతో ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తున్నారని, తాను మాత్రం వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఆయన తెలియజేశారు.మొత్తానికి సుగవాసి అగ్ర నాయకులపై చేసిన వ్యాఖ్యలు జిల్లాలో చర్చనీయాంశం అయ్యాయి.

# స్వచ్ఛహిత హి సేవ పక్షోత్సవాలు

## జెండా ఊపి ప్రారంభించిన ప్రముఖులు




పులివెందుల మేజర్‌న్యూస్: పులివెందుల మున్సిపాలిటీలో నిర్వహించిన గ్రామలిస్వచ్ఛత హి సేవా పక్షోత్సవాలులోలి భాగంగా విద్యా ర్థులు మానవహారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పులి వెందుల తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, కడపజిల్లా బిజెపి అధ్యక్షుడు శశి భూషణ్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మరియు టీడీపీ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొని విద్యార్థుల అందరి చేత స్వచ్ఛత హి సేవా ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా బీటెక్ రవి మా ట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 02 వరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం నిర్వహి స్తున్న సేవా పక్షోత్సవాల్లో భాగంగా "స్వచ్ఛతా హీ సేవా 2024" కార్యక్రమం 15 రోజులు పాటు నిర్వహిస్తారని, భారతదేశం శుభ్రంగా ఉండాలి అలాగే ఆంధ్రప్రదేశ్ శుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టాలని,ప్రతి ఒక్కరు బాధ్యత వ హించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ కూటమి నాయకులు, కార్య కర్తలు, విద్యార్థులు మున్సిపాలిటీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా దర్బార్ ద్వారా ప్రజల సమస్యలు అక్కడికక్కడే పరిష్కారం

## రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



చిన్నమండెం మేజర్ న్యూస్ ప్రజా దర్బార్ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం చిన్నమండెం మండలం, బోరెడ్డి గారి పల్లెలోని తమ నివాసం నందు రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ.... గతంలో ప్రజల సమస్యలు పరిష్కారం కాక నానా ఇబ్బందులు ఎదుర్కొనే వారని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామన్నారు. అన్నమయ్య జిల్లాలో ఎక్కువగా గత ప్రభుత్వంలో జరిగిన అక్రమాలు , భూ కబ్జాల మీద అధికంగా ఫిర్యాదులు వస్తున్నాయని వీటిపై ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులకు ఫోన్ చేసి సమస్యలు పరిష్కరించడం జరుగుతుందన్నారు. సుండుపల్లె మండలం, పెద్దమాదిగపల్లె గ్రామానికి చెందిన ఎన్ .లక్ష్మమ్మ గత కొన్నేళ్లుగా తన భూమిలో బోరు వేసుకొని వివిధ పంటలు సాగు చేసుకుంటున్నామని ఈ మధ్య కాలంలో వీఆర్వో ఆ భూమిలో ఎటువంటి పంటలు వేయకూడదని ఇబ్బందులు పెడుతున్నారని మంత్రివర్యులకు తెలిపారు. సమస్యను పరిశీలించి బాధితురాలికి న్యాయం చేయాలని మంత్రి సంబంధిత తహసీల్దార్లను ఆదేశించారు.

# ఫిర్యాదులను నిర్ణీత సమయంలోగా పరిష్కరించండి

## ఎస్.పి హర్షవర్ధన్ రాజు



కడప క్రైమ్ మేజర్‌న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో వచ్చే ఫిర్యాదులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా ఎస్.పి వి.హ ర్షవర్ధన్ రాజు పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఆధ్వర్యంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం జరిగింది. ప్రజల నుండి జిల్లా ఎస్పీ నేరుగా ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను ముఖాముఖి మాట్లాడి అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులను సంబంధిత పోలీస్ అధికారులకు అప్ప గించి సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు. వికలాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు మొదట ప్రాధాన్యతనిస్తూ సత్వరమే సమగ్ర విచారణ జరిపి, వారి సమస్యలను పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేనటువంటి ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లో, సర్కిల్ కార్యాలయాలు, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చని సూచిం చారు. సదరు ఫిర్యాదులను "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" ఫిర్యాదులు గానే పరిగణించి సకాలంలో సత్వర న్యాయం చేయడం జరుగుతుందని తెలిపారు.

# పేదల గురించి ఆలోచించేది కూటమి ప్రభుత్వం : అద్దేపల్లి



రాజంపేట మేజర్ న్యూస్: నిరంతరం పేదల గురించి ఆలోచించేది కూటమి ప్రభుత్వం అని టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి అద్దేపల్లి ప్రతాప్ రాజు అన్నారు. రాజంపేట మండలం అన్నమయ్య నగర్ లో సోమవారం ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ప్రభుత్వం 100 రోజుల్లో అనేక కీలకమైన నిర్ణయాలను తీసుకుందన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసి ప్రజల ఆస్తులకు భద్రత కల్పించారని తెలిపారు.

# మందబైలు భూమిని ఆక్రమించారంటూ ఎమ్మార్వోకి వినతి పత్రం



సుండుపల్లె మేజర్ న్యూస్ సుండుపల్లి మండలం బాగంపల్లి గ్రామపంచాయతీ గంగిరెడ్డి గారి పల్లి నందు 369 సర్వేనెంబర్ గల మంద బైలు భూమిని ఆక్రమించారని ఆ భూమి నందు పెద్ద పెద్ద చెట్లు వేసి కంచి వేసి అనుభవి స్తున్నారని, ఆక్రమణదారుల పైన కఠిన చర్యలు తీసుకొని ఆ భూమిని ఎంపీపీ స్కూల్ కి ఆటస్థలం లేనందున ఆ మంద బైలు భూమిని రెవెన్యూ వారు స్వాధీన పరుచుకుని పిల్లలు ఆడుకునేందుకు ఆ స్థలాన్ని కేటాయించాలని గంగిరెడ్డి గారి పల్లి ఎంపీపీ స్కూల్ చైర్మన్ పి. మల్లికార్జున, గంగిరెడ్డి గారి పల్లి గ్రామ ప్రజలు ఎమ్మార్వో దైవాధీనంకి వినతి పత్రాన్ని అందజేశారు. వెంటనే ఎమ్మార్వో దైవాధీనం స్పందిస్తూ ఆ మంద బైలు భూమి ఎంత ఉందో పరిశీలించాలని ఆర్ఐకి ఆదేశాలించారు.

# ఏఐ ఆధారిత అప్లికేషన్లతో కొత్త అవకాశాలకు నాంది



కురబలకోట,మేజర్ న్యూస్ : మండలంలోని అంగళ్లు వద్ద గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు "వేరియబిలిటీ పారాసిటిక్స్ కింద క్రాస్‌బార్ ఆధారిత మిక్స్‌డ్ సిగ్నల్ న్యూరల్ ఆర్కిటెక్చర్స్"పై ఐఈఈఈ సర్క్యూట్స్ అండ్ సిస్టమ్స్ సొసైటీ విశిష్ట లెక్చరర్ ప్రోగ్రామ్ (డీఎల్పి)ను నిర్వహించారు.ఈ కార్యకమానికి ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ డాక్టర్ అలెక్స్ జేమ్స్,డిజిటల్ యూనివర్శిటీ కేరళ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం శక్తి-సమర్థవంతమైన మరియు అధిక-పనితీరు గల ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సిస్టమ్‌ల కోసం డిమాండ్ పెరుగుతూనే ఉంది,పరిశోధకులు తమ దృష్టిని సిగ్నల్ న్యూరల్ ఆర్కిటెక్చర్‌ల వైపు మళ్లిస్తున్నారు-ఇది న్యూరల్ నెట్‌వర్క్ డిజైన్ మరియు గణనలో విప్లవాత్మక మార్పులు చేస్తుందని,ఈ వినూత్న ఆర్కిటెక్చర్ వేగం మరియు సామర్థ్యం రెండింటినీ మెరుగుపరచడానికి సాంప్రదాయ నాడీ నెట్‌వర్క్‌లతో సిగ్నల్ ప్రాసెసింగ్ టెక్నిక్‌లను అనుసంధానిస్తుంది అని అన్నారు. పరిశ్రమల అంతటా ఏఐ ఆధారిత అప్లికేషన్‌ల కోసం కొత్త అవకాశాలకు నాంది పలుకుతున్నదని ఆయన అన్నారు. శక్తి-సమర్థవంతమైన నిర్మాణాల అన్వేషణకు అనేక పరిణామాలు దారితీసింది అని ఆయన అన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్, ఇంటర్నేషనల్ డీన్ డాక్టర్ శ్రీమంతా బసు,కో- ఆర్డినేటర్ డాక్టర్ సి.కుమార్,డాక్టర్ నెహ్రూ కంద స్వామి, సీనియర్ మేనేజర్ - ఇంటర్నేషనల్ సెల్ యూ.విజయలక్ష్మి పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర,విజన్,2047 పై అవగాహన

## మండల ప్రత్యేక అధికారి జయసింహ



సిద్ధవటం మేజర్ న్యూస్ సిద్ధవటం మండల కేంద్రమైన సిద్ధవటంలోని ఎంపీడీవో కార్యాలయం సభా భవనంలో సోమవారం స్వర్ణాంధ్ర విజన్ 2047 కార్యక్రమం పై అధికారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించామని మండల ప్రత్యేక అధికారి జయసింహ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు స్వర్ణాంధ్ర 2047 సాధించేందుకు స్వర్ణ కడప విజన్ డాక్యుమెంటును తయారు చేసేందుకు మండల శాఖ అధికారులకు సచివాలయ ఉద్యోగులకు సమావేశం నిర్వహించామన్నారు, ఎడ్యుకేషనల్, హెల్త్ కేర్,వ్యవసాయం,ఎనర్జీ టూరిజం, విజన్ డాక్యుమెంటరీ తయారు చేసి 2024 నుండి2029 వరకు గ్రామ పంచాయతీల తీర్మానం తీసుకోవాలన్నారు, స్వర్ణాంధ్ర విజన్ 2047 కు సంబంధించి క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేసి ప్రజల నుండి సర్వే ద్వారా సేకరణ జరుగుతుందని ఆయన అన్నారు అనంతరం అధికారులు స్వర్ణాంధ్ర విజన్ 2047 పోస్టర్ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి, జవహర్ బాబు, మండల అధికారులు వీఆర్వోలు, గ్రామపంచాయతీ కార్యదర్శులు సచివాలయ ఉద్యోగులు ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# పీలేరు పంచాయతీ కార్మికులకు ఆరోగ్య పరీక్షలు



పీలేరు మేజర్ న్యూస్ పీలేరు పంచాయతీలోని పారిశుద్ధ్య కార్మికులకు, విద్యుత్ విభాగాలకు చెందిన వారితో పాటు కిందిస్థాయి ఉద్యోగు లకు కూడా పీలేరు ప్రభుత్వ ఆసపత్రి ప్రధాన వైద్య అధికారి డాక్టర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సోమవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రధానంగా పారిశుధ్య కార్మికులు వీధి వీధుల్లో తిరిగి చెత్త సేకరణతో పాటు మురుకునీటి కాలువల శుభ్రత కూడా చేయడం వల్ల వారికి ఎక్కువగా ఎక్కువగా చర్మవ్యాధులు వస్తా యని ముఖ్యంగా వారు ప్రతి నెలకు ఒకసారి ప్రధాన ఆసుపత్రిలో వైద్య పరీ క్షలు చేయించుకోవడం మంచిదని ఆయన తెలిపారు. కార్మికులందరూ దుర అలవాట్లకు దూరంగా ఉండాలని డ్యూటీ ముగించుకుని ఇంటికి వచ్చిన వెంట నే కాళ్లు చేతులు శుభ్రంగా కడుక్కొని స్నానం చేయాలని ఆయన సూచించారు. పంచాయతీ కార్యదర్శి గురుమోహన్ మాట్లాడుతూ తాను కార్యదర్శిగా బాధ్యత లు చేపట్టిన తర్వాత పంచాయతీ ఆదాయాన్ని పెంచాను అని సిబ్బందితో పాటు కార్మికులు కూడా సహకరిస్తున్నారని ఆరోగ్యపరంగా వారికి రావలసిన సబ్బులు బట్టలు, నూనెలు చెప్పులు అన్ని సకాలంలో అందజేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్‌తోపాటు సచివాలయ ప్రధాన వైద్యఅధికారిని ఎస్ ఆయిషా, కుసుమ, సుజాత, సునీత, సంధ్య పాల్గొన్నారు

# జాబ్ మేళాల ద్వారా ఉపాధి అవకాశాలు

## - ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా



మదనపల్లె టౌన్, మేజర్ న్యూస్ : మదనపల్లి పట్టణం శ్రీజ్ఞానాంబిక డిగ్రీ కళాశాల నందు సోమవారం మెగా జాబ్ మేళా జరిగింది.ఈ కార్యక్రమ నికి ముఖ్య అతిథిగా నియోజక వర్గం శాసన సభ్యులు షాజహాన్ బాషా హాజరై జ్యోతి ప్రజ్వలన గావించి జాబ్ మేళాను ప్రారంభించారు.ఈ జాబ్ మేళాలో సుమారు 30 వరకు నాన్ ఐటి కంపెనీలు పాల్గొన్నాయి.డిగ్రీ అర్హతతో వివిద కంపెనీలు ప్రతిభ వున్న వారిని ఉద్యోగాలకు ఎంపిక చేశారు.ఈ సందర్భంగా మదనపల్లి శాసనసభ్యులు షాజహాన్ బాషా మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడమే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం అని పేర్కొన్నారు. ఇందులో భాగంగానే మదనపల్లెలో జాబ్ మేళాను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ మేళా ద్వారా ప్రతిభ కలిగిన యువతకు పలు కంపెనీలు గుర్తించి వారికి ఉపాధి ఉద్యోగ అవకాశాలు ఇవ్వడం ఏంతో సంతోషంగా ఉందన్నారు. జ్ఞానాంబిక కళాశాల కరస్పాండెంట్ రాటకొండ గురుప్రసాద్ మాట్లాడుతూ మంచి కార్యక్రమానికి తమ కళాశాల వేదిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రమాదేవి, జనసేన నాయకురాలు దారం అనిత,వివిధ కంపెనీల ప్రతి నిధులు, కళాశాల సిబ్బంది,పార్టీ నాయకులు,నిరుద్యోగ యువత పాల్గొన్నారు.

# సుగవాసిని సత్కరించిన టిడిపి మాజీ మైనార్టీ అధ్యక్షులు



ఒంటిమిట్ట మేజర్ న్యూస్ మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన ఒంటిమిట్టలో మండల టిడిపి నాయకులు ఏర్పాటు చేసిన సమావేశానికి సోమవారం రాజంపేట తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు సుగవాసి. బాల సుబ్రహ్మణ్యం హాజరైన నేపథ్యంలో ఒంటిమిట్ట మండలం నర్వకాటి పల్లె రైల్వే స్టేషన్ కాలనీకి చెందిన మాజీ మైనారిటీ అధ్యక్షులు ఎస్. గఫార్ రెహమాన్ కార్యక్రమానికి హాజరై ఆయనను శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించడం జరిగింది. కార్యక్రమంలో వెంకటయ్య ,సుబ్బయ్య, గోవిందు, మహేంద్ర తదితరులు ఉన్నారు.

## మంత్రి నిమ్మల రామనాయుడుని కలిసిన నిరంజన్ నాని



మదనపల్లె,మేజర్ న్యూస్ : హంద్రీ-నీవా పనుల పర్యవేక్షణకు నిమిత్తం జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామనాయుడు మదన పల్లెకి విచ్చేశారు.ఈ నేపథ్యంలో సోమవారం హార్సిలీహిల్స్ నందు తెలుగు ప్రొఫెషనల్ వింగ్ నాయకులు నిరంజన్ నాని పుష్పగుచ్ఛం అందజేసి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నిరంజన్ నాని మాట్లాడుతూ రాజం పేట పార్లమెంటు పరిధిలోని అన్నమయ్య డ్యాం మరమ్మత్తులు మరియు పడ మటి ప్రాంత రైతులకు ఎక్కువ ఉపయోగపడే హంద్రీ-నీవా కాలువ పనులు త్వరితగతిన పూర్తి చేయడానికి కృషి చేస్తున్న మంత్రికి ధన్యవాదాలు తెలియ జేశామన్నారు. సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి, హంద్రీ-నీవా కాలువ ద్వారా తంబళ్లపల్లి, మదనపల్లి నియోజకవర్గాల్లోని చెరువులు,కుంటలను నింపి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామని మంత్రి హామీ ఇచ్చారని నిరంజన్ నాని తెలిపారు.

# ట్రాన్స్కో ఏడి శ్రీనివాసులు సేవలు అమూల్యమైనవి

## - కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి



మదనపల్లె,మేజర్ న్యూస్ : పుంగనూరు విద్యుత్ శాఖ ఏడి శ్రీనివాసులను సోమవారం కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి మర్యాద పూర్వ కంగా కలిశారు. వాల్మీకిపురంలో ట్రాన్స్కో ఏడిగా పనిచేస్తూ బదిలీపై పుంగ నూరుకి వెళ్లారు. ఈ సందర్భంగా పుంగనూరు విద్యుత్ శాఖ కార్యాల యంలో ఏడి శ్రీనివాసులకి సర్పంచ్ చలపతి పూలబొకే ఇచ్చి శాలవతో సన్మానించారు. ఈ సందర్భంగా పసుపులేటి చలపతి మాట్లాడుతూ ట్రాన్స్ కోలో ఏడీ శ్రీని వాసులు సేవలు అమూల్యమైనవని కొనియాడారు. భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ సైనికులు శివారెడ్డి, పంచాయతీ కార్యదర్శి బాబా మస్తాన్ పాల్గొన్నారు.

# మంగంపేటలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం



ఓబులవారిపల్లి మేజర్ న్యూస్: సర్పంచ్ సుధాకర్ తెలుగుదేశం పార్టీ మాజీ పార్లమెంట్ కార్యదర్శి అనుమలగుండం చంద్రమోహన్ టిడిపి సీనియర్ నాయకులు కల్లా చలపతి ఆధ్వర్యంలో చెట్లను నాటి చెట్లను నాటి చెత్త బుట్టలను పంపిణీ చేయడం జరిగింది అనంతరం చెట్లను నాటి మంగంపేటలో 906 మందికి ఆయుష్మాన్ భారత్ కార్డుల మంజూరు కాగా వాటిని పంపిం చేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు పులపుతూరి రామ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఆయుష్మాన్ భారత్ కార్డు ద్వారా 70 సంవత్సరాలు నిండిన వృద్ధులు కూడా 5 లక్షల వరకు ఉచిత వైద్య సదుపాయాన్ని దేశ వ్యాప్తంగా వివిధ ప్రైవేట్ ఆస్పత్రులలో వినియోగించుకునే అవకాశం ప్రధాన నరేంద్ర మోడీ కల్పించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కల్లా చలపతి గూనిపాటి చిన్న రాయుడు గూనిపాటి వేణు గోపాల్ సుదర్శన్ రెడ్డి సుధాకర్ పాల్గొన్నారు.

## మనము సగము మనుషులు!

# మన శరీరంలో సగానికి పైగా సూక్ష్మజీవులే



పులివెందుల అర్బన్ మేజర్‌న్యూస్ : ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జంతు శాస్త్ర విభాగంవారు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సదస్సులో మేఘాలయ సెంట్రల్ యూనివర్సిటీ లో మైక్రోబయాలజీ రీసెర్చ్ విభాగం లో పని చేస్తున్న డి.హరీష్ మన శరీరంలో సగానికి పైగా శరీరాన్ని ఆవాసంగా చేసుకొని సూక్ష్మజీవులు నివసిస్తాయని, మనం ఎంత శుభ్రంగా కడిగినా మన శరీరం మూలల్లో, పగుళ్లు చీలికలలో సూక్ష్మజీవులు ఉంటాయని, జీర్ణ క్రియల వ్యాధి నిరోధక వ్యవస్థను నియంత్రించడంలో,, కీలకమైన విటమిన్లను తయారు చేయడంలో సూక్ష్మజీవుల పాత్ర గురించి రహస్యాలను శాస్త్రవేత్తలు వేగంగా కనుక్కుంటున్నారని, ప్రాణాంతక వ్యాధులు కలగజేసే సూక్ష్మజీవులపై వాడే యాంటీబయాటిక్స్ మన శరీరంలో మంచి బాక్టీరియాకు నష్టం కలగచేస్తాయని, ఒక స్పూను పరిమాణం ఉన్న మానవ మలములోని సూక్ష్మజీవులు ఒక టన్ను డివిడిలో నిక్షిప్తం చేయగల సమాచారం కన్నా ఎక్కువ సమాచారం ఉంటుందని తెలియజేశారు. ఈ సూక్ష్మజీవుల డిఎన్ఏ నత్రజని క్రమము ఎలా కనుక్కోవాలో సోదాహరణంగా వివరించారు. ఈ సదస్సులో వైస్ ప్రిన్సిపల్ ఎల్. సుధీర,డా.సి. బాల నారాయణ జంతుశాస్త్రం హెచ్.వో. డి డాక్టర్. యు. శ్రీనిత రెడ్డమ్మ, ప్రవళిక పాల్గొన్నారు.

# ఘన జీవామృతం తయారీ



పులివెందుల రూరల్, మేజర్‌న్యూస్ : పులివెందుల మండలం ఈ కొత్తపల్లి గ్రామపంచాయతీలో మాస్టర్ ట్రైనర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ రైతు సాధికారక సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ విజయ్ కుమార్ ఆశయాలతో రైతు ప్రసాద్ రెడ్డి కి ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో ఘనజీవామృతం తయారీ చేయడం జరిగింది. 100 కేజీల ఆవు పేడను తీసుకొని 2 కేజీల పప్పు దినుసుల పిండి,2 కేజీల నల్ల బెల్లం,తగినంత మూత్రం, గుప్పెడు పుట్ట మట్టి తీసుకుని అన్నింటినీ బాగా కలిసేలా కల తిప్పడం జరిగింది అన్నారు. నరసింహారెడ్డి మాట్లాడుతూ నీడన వారం రోజులు ఆరబెట్టున తర్వాత ఘన జీవామృతం తయారవుతుంది. తయారైన ఘనజీవామృతాన్ని ఏ పంటకైనా పంట పెట్టే ముందు పంట పెట్టిన తర్వాత మొక్కకు అందించడం వలన భూమి సారవంతమై మొక్కకు అన్ని రకాల పోషకాలు తీసుకొని మంచి పంటలు అందిస్తుని అన్నారు,ఈ కార్యక్రమంలో ఎన్ ఎఫ్ ఏ నరసింహారెడ్డి,మాస్టర్ ట్రైనర్ భాస్కర్ రెడ్డి, సిడిఐ సుభాని, ఐసిఆర్‌పి ప్రవీణ, లక్ష్మీదేవి, జయలత, ప్రమీల బాయ్, ముని లక్ష్మి, శివ పార్వతి పాల్గొన్నారు.

# గ్రంథాలయం ఆదివారం కూడా అందుబాటులో ఉంటుంది

## ప్రిన్సిపల్ సగిలి ప్రకాష్ రావు



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ళ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని గ్రంథాలయం సాధారణ పనిదినాలతో పాటు ఆదివారము కూడా అందుబాటులో ఉంటుందని ప్రిన్సిపాల్ సగిలి ప్రకాష్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ కళాశాలలోని గ్రంథాలయంలో దాదాపు పన్నెండు వేల పైచిలుకు పుస్తకాలు ఉన్నాయని, ఉద్యోగ పోటీ పరీక్షలకు సిద్ధపడే ఉద్యోగార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ సదవకాశాన్ని పట్టణ విద్యార్థులు ఉపయోగించుకొని ఉజ్వల భవిష్యత్తు తీర్చిదిద్దుకోవాలని తెలిపారు.

# చీపురు ఇంట్లో ఈ దిక్కున ఉంచితే సంపద పెరుగుతుంది



తొండూరు, మేజర్‌న్యూస్: వాస్తు శాస్త్రంలో దిశలు ముఖ్యమైనవి. ప్రతిదీ ఒక నిర్దిష్ట ప్రదేశంలో ఉంచడం వల్ల ఇంట్లో సానుకూల శక్తి నెలకొంటుంది. ఎలాంటి సమస్యలు రావు. వాస్తు శాస్త్రం ప్రకారం.. చీపురును ఎక్కడ పెట్టాలి? దీన్ని ఏ సమయంలో కొనాలి..? అనేది కూడా ఒక ముఖ్యమైన అంశం.. వాస్తుశాస్త్రంలో చీపురుకు సంబంధించిన కొన్ని వాస్తు నియమాలు సూచించారు. మీరు ఇంట్లో ఉపయోగించే చీపురు సరైన దిక్కున పెడితే ఐశ్వర్యం పెరుగుతుంది. దీంతో సంతోషం కూడా పెరుగుతుంది ్ర వాస్తు ప్రకారం చీపురు విషయంలో మనం చాలా అప్రమత్తంగా ఉండాలంటున్నారు నిపుణులు. చీపురును ఎలా పడితే అలా పడేయకూడదని చెబుతున్నారు. ఎక్కడ పడితే అక్కడ అస్సలు ఉంచకూడదు. ఇలా చేయడం వల్ల లక్ష్మీదేవికి కోపం వస్తుందట. అంతేకాదు మీ ఇంట్లో దరిద్రం పెరిగే అవకాశం ఎక్కువగా ఉంటుంది. చీపురు విషయంలో మీరు కొన్ని నియమాలు కచ్చితంగా పాటించాలి. లేకపోతే మీరు ఆర్థిక పరమైన ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంద్ని ముందుగా చీపురు కొనే విషయంలో పాటించాల్సిన జాగ్రత్తలు తప్పనిసరిగా తెలుసుకోవాలి. చీపురును కొనడానికి సరైన సమయం అమావాస్య, మంగళవారం, శనివారం, ఆదివారం రోజులలో మాత్రమే చీపురు కోనాలట. అలాగే సోమవారం, శుక్లపక్షంలో చీపురు కొనకూడదని వాస్తుశాస్త్రం చెబుతోంది. దీన్ని అశుభంగా భావిస్తారు. ఒక వేళ ఈ రోజు చీపురును కొంటే మీరు ఆర్థిక సమస్యలను ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఇక ఇంట్లో ఉపయోగిస్తున్న చీపురును ఎప్పుడూ కూడా దక్షిణ, పడమర దిశల మధ్య స్థలంలోనే ఉంచాలని వాస్తు శాస్త్రం చెబుతోంది. అలాగే, చీపురును ఎప్పుడూ కూడా నిలబెట్టకూడదట. చీపురును ఎప్పుడూ కూడా కింద పడుకోబెట్టాలి. ముఖ్యంగా చీపురును వంట గదిలో అసలే ఉంచకూడదట. అలాగే, రెండు చీపుర్లు ఎప్పుడూ కలిపి ఉంచకూడదు. ఈ నియమాలను పాటిస్తే మీకు లక్ష్మీదేవి అనుగ్రహం ఉంటుంది. అలాగే మీ ఇంట్లో డబ్బుకు కొరత ఉండదని చెబుతున్నారు. చీపురును ఏ దిశలో ఉంచారో, దానిని ఉపయోగించే దిశ కూడా ముఖ్యమైనది.. మీరు ఇంటిని శుభ్రం చేసినప్పుడు ముందుగా పశ్చిమం లేదా ఉత్తరం వైపు నుండి తుడుచుకోవడం ప్రారంభించండి. ఇలా చేస్తే లక్ష్మీ దేవి మీ ఇంట్లోనే ఉంటుంది. అదే సమయంలో, ఊడ్చిన తర్వాత మురికి చెత్తను డస్ట్‌బిన్‌లో వేయాలి. ఎక్కడ పడితే అక్క చెత్త కుప్పలు వేస్తే పేదరికం, కష్టాలు పెరుగుతాయి. వాస్తు శాస్త్రం ప్రకారం.. చీపురును కాళ్లతో ఎప్పుడూ తన్నకూడదు. అలాగే, చీపురును ఎప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలి. ఇకపోతే, సాయంత్రం తర్వాత ఇంట్లో చీపురును పెట్టడం మంచిది కాదు. జ్యోతిష్యుల ప్రకారం.. ఇలా చేయడం వల్ల మీ ఆర్థిక పరిస్థితి దిగజారుతుంది. సూర్యోదయం తర్వాత సూర్యాస్తమయం ముందు వరకు చీపురును ఉపయోగించొచ్చు.

# వైఎస్సార్ సీపీ కార్యకర్త ఖాదర వల్లి కుమార్తె వివాహ వేడుకలకు ఎమ్మెల్సీ గోవిందరెడ్డి



గోపవరం మేజర్‌న్యూస్: బద్వేల్ పట్టణంలోని ఎన్.ఎం.ఎస్ కళ్యాణ మండపంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఖాదర్ వల్లి కుమార్తె వివాహ వేడుకలకు విచ్చేసిన నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ ఖాదరవల్లి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అంటే చాలా అభిమానం పార్టీ కార్యక్రమాలకు ఎక్కడ జరిగిన తెలుసుకొని ముందుండి వచ్చి కష్టపడి పనిచేసే వ్యక్తి ఇతను నిరుపేద కుటుంబానికి చెంది వారైనప్పటికి మన పార్టీ తరఫున నేను ,ఎమ్మెల్యే పలు ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానుల సహకారంతో ఆర్థిక సహాయం అందజేసినట్టు తెలిపారు. అలాగే ఖాదర్ వెల్లి వారికి సహాయం చేసిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమణారెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ గోపాలస్వామి, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీరాములు, మాజీ డైరెక్టర్లు సుందర్ రాంరెడ్డి, అల్లా ప్రకాష్,పార్టీ సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, చెన్న కృష్ణారెడ్డి, మౌలాలి, రఘురాం రెడ్డి, మల్లికార్జున రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, రమణ, రాజా యాదవ్, ఉమర్ , మహమ్మద్ హసన్, కె వి సుబ్బారావు, నారాయణ,జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు సాయి నారాయణ రెడ్డి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 25న కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిరసన

కడప కలెక్టరేట్ మేజర్‌న్యూస్: ఆంధ్ర రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులు గడిచిన నేపథ్యంలో తమ ప్రభుత్వం సాధించిన విజయాలతో కూడిన కరపత్రాన్ని టిడిపి ప్రభుత్వం విడుదల చేసిన విషయం విదితమే. తమ వైఫల్యాలనుకూడా ప్రభుత్వ విజయాలుగా చూపిస్తూ ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు గాలికి వదిలేసి ప్రజలను మోసం చేస్తోందని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి సోమవారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ తరఫున టిడిపి ప్రభుత్వానికి తమ కర్తవ్యాన్ని గుర్తు చేసే విధంగా టిడిపి ప్రభుత్వం అమలు చేస్తానని చెప్పిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 25వ తేదీ జిల్లా కలెక్టర్ కార్యాల యం ఎదుట “థాళీ బజావో” పేరిట నిరసన కార్యక్రమం ఏర్పాటు చేయడమైంది.ఇది జిల్లా కాంగ్రెస్ కమిటీ, నగర కాంగ్రెస్ కమిటీ, ఆధ్వర్యంలో నిరసన చేపట్టడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు, నగర కాంగ్రెస్ అధ్యక్షులు, అనుబంధ విభాగాలు ఎన్. ఎస్.యు.ఐ. యువజన కాంగ్రెస్, సేవాదళ్, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొంటారు. కావున జిల్లా నలుమూలల నుంచి కాంగ్రెస్ కార్యకర్తలు అందరూ పాల్గొనవల సిందిగా కాంగ్రెసు పార్టీ కోరారు.

# సి కొత్తపల్లె గ్రామ పొలంలో చెక్ డాం ఆక్రమించిన భూ కబ్జాదారుడుపై చర్యలు తీసుకోవాలి

## ఆర్డీవోకు వినతి పత్రం ఇచ్చిన సిపిఎం నాయకులు



గోపవరం, మేజర్‌న్యూస్ : భాకరాపేట చెరువును ఆక్రమించి దిమ్మెలు ఫ్యాక్టరీని నడుపుతున్న భూకబ్జారులపై కేసులు నమోదు చేయాలి ఆర్డీవోకు వినతి పత్రం ఇచ్చిన సిపిఎం నాయకులు బద్వేల్ పట్టణంలో భాకరాపేట చెరువును ఆక్రమించి అలాగే సి కొత్తపల్లె గ్రామ పొలంలో చెక్ డామును ఆక్రమించిన వైసిపి స్వచ్ఛంద్ర మాజీ రాష్ట్ర డైరెక్టర్ కేశవరెడ్డి మరియు ముఖ్య అనుచరుడు పొంగూరు నాగరాజు పై చట్టపరమైనటువంటి చర్యలు తీసుకొని కేసులు నమోదు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ బద్వేల్ పట్టణ కార్యదర్శి కే.శీను డిమాండ్ చేశారు సోమవారం సిపిఎం బద్వేల్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బద్వేల్ ఆర్డిఓ బద్వేల్ ఎమ్మార్వో బద్వేల్ ఇరిగేషన్ బద్వేల్ మున్సిపల్ కమిషనర్‌కి వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా సిపిఎం బద్వేల్ పట్టణ కార్యదర్శి కే శీను మాట్లాడుతూ... బద్వేల్ మున్సిపాలిటీ 21 వ వార్డు ఐలమ్మ కాలనీ సమీపానగల చెన్నంపల్లి గ్రామ పొలం సర్వేనెంబర్ 15 81 భాకరపాటి చెరువు నందలి వైఎస్ఆర్‌సిపి మాజీ స్వచ్ఛందర కార్పొరేషన్ డైరెక్టర్ గాజులపల్లి కేశవరెడ్డి మరియు అతని ముఖ్య అనుచరుడు పొంగూరు నాగరాజు ఐలమ్మ కాలనీవాసి చెరువును కబ్జా చేసి ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా సిమెంట్ దిమ్మెల పరిశ్రమను ఏర్పాటు చేసుకొని సుమారు ఒక ఎకరా స్థలాన్ని ఆక్రమించుకోవడం జరిగిందన్నారు. ఈ విషయంపై గతంలో నీటిపారుదల రెవెన్యూ అధికారులు జోక్యం చేసుకొని చెరువుకి బౌండర్ వేసి సంబంధిత ఫ్యాక్టరీని తొలగించాలని అలాగే అక్కడ హెచ్చరికలు జారీ చేసినప్పటికీ అవేమీ పట్టించుకోకుండా వేసిన బౌండరిని సైతం జెసిబిల సాయంతో పూడ్చివేసి యధా స్థానంలో ఫ్యాక్టరీని నిర్వహిస్తున్నారు పరిశ్రమ ఏర్పాటుకు పరిశ్రమ శాఖ విద్యుత్ శాఖ మున్సిపల్ శాఖ కాలుష్య నియంత్రణ మండలి కార్మిక శాఖ రెవెన్యూ నీటిపారుదల అధికారుల నుండి అనుమతులు లేకుండానే పరిశ్రమను నిర్వహిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టడమే కాకుండా బద్వేల్ మున్సిపాలిటీ ద్వారా ఐలమ్మ కాలనీకి సరఫరా చేసే మంచినీరు సైతం దిమ్మెల ఫ్యాక్టరీకి వాడుకోవడం వలన కాలనీ వాసులకు మంచినీరు సక్రమంగా అందడం లేదన్నారు అలాగే బద్వేల్ మండలం సి కొత్తపల్లె గ్రామ పొలం మెయిన్ కాలువ ప్రక్కన ప్రభుత్వం వారు చెక్ డాం నిర్మించినారు అదే చెక్ డ్యామ్‌తో పాటు చుట్టూ ఉన్న ఒక ఎకరా ప్రభుత్వ భూమిని కబ్జా చేసి చుట్టూ కంచి వేసుకొని అక్రమంగా రూమ్‌ని రూపించుకున్నాడు ఈ విషయంపై నీటిపారుదల శాఖ అధికారులు జోక్యం చేసుకోకుండా నిమ్మకు నీరు ఎత్తినట్లు కబ్జాదారులకు సహకరిస్తున్నారు. చెక్ డ్యామ్ చుట్టూ కంచి వేసి ప్రభుత్వమే తిరిగి స్వాధీలుపరచుకొని ప్రజా ప్రయోజనాలకు ఉపయోగించుకోవాలని కబ్జాదారులపై అతనికి సహకరిస్తున్న అధికారులపై చట్టపరమైనటువంటి చర్యలు తీసుకొని వెంటనే అరెస్ట్ చేయాలి అన్నారు

# బీమా రంగంలో ధృవతార జీవిత బీమా సంస్థ

## ఎల్ఐసి యూనియన్ జోనల్ నేత తిరుపతయ్య

కడప ఐటిఐ సర్కిల్, మేజర్‌న్యూస్: బీమా రంగంలో కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తున్న మార్పుల నేపథ్యంలో పాలసీదారుల సేవలను మరింత మెరుగుపరచి వారితో బంధాన్ని ధృడపరచుకుని ఎల్ఐసి బలోపేతానికి అందరూ కృషి చేయాలని సౌత్ సెంట్రల్ జోన్ ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సహాయ కార్యదర్శి జి.తిరుపతయ్య పిలుపునిచ్చారు.కడప డివిజన్ యూనియన్ మహాసభలకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఆయన కార్మికుల కర్తవ్యాలను ప్రబోధించారు. కేంద్రంలో బిజెపి ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పడినా, దాని గత పదేళ్ళ విభజన విధానాలకు, ఆర్థిక విధానాలకు ప్రజలు మద్దతివ్వలేదన్నారు. దేశాల మధ్య సమస్యలు పరిష్కరిస్తామని గొప్పలు పోయే బదులు దేశంలోని మణిపూర్ సమస్యను పరిష్కరించేందుకు, కోల్కతా జూనియర్ డాక్టర్ పై అత్యాచారం లాంటి సంఘటనలను నివారించే దిశగా ప్రభుత్వం పని చేయాలన్నారు. నిరుద్యోగాన్ని నివారించాలని, ప్రభుత్వం చెబుతున్న ఎంప్లాయిమెంట్ లింక్డ్ ఇన్సెంటివ్ పథకం లోపభూయిష్టమైనదని అన్నారు. పర్మనెంట్ ఉద్యోగాలకు బదులు అప్రెంటీసు నియామకాలంటే శ్రమదోపిడికి అవకాశం ఇవ్వడమే అన్నారు. భిన్నత్వంలో ఏకత్వమే అసలైన భారతీయత అని, దీనిని ఆటంకపరిచే వారిని ఉపేక్షించరాదన్నారు. సమకాలీన పరిస్థితులపై అవగాహనతో సోదర సంఘాలతో సంఘీభావ కార్యక్రమాలను చేపడుతూ ముందుకు సాగాలన్నారు. మహాసభల్లో కడప సీనియర్ డివిజనల్ మేనేజర్ జి కె ఆర్ వి రవికుమార్ సందేశం ఇచ్చారు. జోనల్ కోశాధికారి ఆర్ శ్రీనివాసన్, సంఘాల ప్రతినిధులు చంద్రపాల్, రామాంజనేయులు, సుధీకర్, కామనూరు శ్రీనివాస్ రెడ్డి, అజీజ్, హరి, సుబ్బారెడ్డి మాట్లాడారు. మహాసభలకు డివిజన్ అధ్యక్షుడు అవధానం శ్రీనివాస్ అధ్యక్షత వహించారు, యూనియన్ పతాకావిష్కరణ చేశారు, ప్రధాన కార్యదర్శి రఘునాథ రెడ్డి ప్రవేశపెట్టిన కార్యవర్గ నివేదిక ఆమోదించారు. నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. యూనియన్ డివిజన్ నూతన కార్యవర్గం ఏర్పాటు : అధ్యక్షులు అవధానం శ్రీనివాస్, డిఓ, కడప ఉపాధ్యక్షులు పి.అయ్యవారురెడ్డి, డిఓ, కడప, వై కళ్యాణ్ , రాయచోటి, కెపి సూరిబాబు, అనంతపురం1 పిఎస్ రవిబాబు, ఆదోని, ప్రధాన కార్యదర్శి ఎ.రఘునాథరెడ్డి, డిఓ, కడపలి, సంయుక్త కార్యదర్శులు : జి వారిజాతమ్మ, డిఓ, కడప, కేసిఎస్ రాజు, డిఓ, కడప, ఎస్ శ్రీనివాసులు, కదిరి, ఆర్ సునీయకుమార్, కర్నూల్, కోశాధికారి అమీనాపర్వీన్, పి%డ%జిఈఓస్, కడప, సహాయ కోశాధికారి :పి రత్న కిషోర్, డిఓ, కడప, జోనల్ వర్కింగ్ కమిటీ సభ్యులు : ఎస్ అక్బర్ బాషాలను ఎన్నుకున్నారు.

# శ్రీవారి లడ్డు ప్రసాదంపై సిబిఐతో విచారణ చేపట్టాలి

## రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.ఎం. ఓబులేసు యాదవ్



కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్: తిరుమల శ్రీవారి లడ్డు ప్రసాదం పై జరుగుతున్న వివాదంపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జి నేతృత్వంలో సిఐడితో సమగ్ర విచారణ జరిపించి వాస్తవాలను ప్రజలకు తెలపాలని గ్రేటర్ రాయలసీమ విద్యార్థి యువజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.ఎం. ఓబులేసు యాదవ్ డిమాండ్ రాయలసీమ ప్రజల మనోభావాలు దెబ్బతీ సేలా అధికార, ప్రతిపక్ష పార్టీలు వ్యాఖ్యలు చేయడం తగదన్నారు గతంలోనే అనుమానాలు వచ్చినప్పుడు ఎందుకు స్పందించలేదని ఆయన ప్రశ్నించారు రాజకీయ స్వలాభాల కోసం తిరుమల పవిత్రతకు భంగం వాటిల్లే విధంగా సాక్షాత్తు శ్రీవారి ప్రసాదం పై నిందలు వేయడం రాజకీయ కుట్రలో భాగమేనని మండిపడ్డారు మత విదేశాలు రెచ్చగొట్టడం కోసం గతంలో బాబ్రీ మసీద్, అయోధ్య, ఇప్పుడు తిరుపతిని వాడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు రాయలసీమలో చెప్పుకోదగ్గ ప్రాంతమైన తిరుపతి దేవస్థానాన్ని రాజకీయ అవసరాల కోసం కుట్రపూరిత రాజకీయాలు చేయడం మానుకోవాలని తక్షణమే సిబిఐ విచారణ చేపట్టి వాస్తవ విషయాలను ప్రజలకు వివరించాలని కోరారు ఇప్పటికే భక్తులకు అనేక అనుమానాలు వస్తు న్నాయని,వారి మనోభావాలు దెబ్బ తినేలా వారిని అయోమయంలోకి నెట్టారని మండిపడ్డారు.

# ప్రజాసేవే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం

## సింహాద్రిపురం మండల టిడిపి ఇంచార్జి మా రెడ్డి జోగి రడ్డి



సింహాద్రిపురం, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు సేవలు అందించడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని 100 రోజుల సంబరాలు ఆనందంగా జరుపుకోవాలని సింహాద్రిపురం మండల టిడిపి ఇన్చార్జి మా రెడ జోగిరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా సోమవారం ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం వచ్చి 100 రోజులు అయిన సందర్బంగా పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురం మండలంలోని అంకాలమ్మ గూడూరు గ్రామంలో ఇంటింటికి వెళ్లి ఈ రోజుల్లో కూటమి ప్రభుత్వం చేసిన మంచి పనులను గ్రామ ప్రజలకు వివరించిన పులివెందుల టీడీపీ ఇంచార్జ లిబీటెక్ రవి సోదరుడు సింహాద్రిపురం మండల టీడీపీ ఇంచార్జ మారెడ్డి జోగిరెడ్డి, టీడీపీ సీనియర్ నేత లిఅజ్జుగుట్టు రఘునాథరెడ్డి .లి ఈ కార్యక్రమంలో ఎన్ డి ఏ కూటమి టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# రైతుబిడ్డ హరికి దీనబంధు ఆశ్రమానికి నిత్యవసర సరుకులు వితరణ



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్: పులివెందుల నియో జకవర్గం లింగాల మండలం గ్రామ సమీపంలోని దీనబంధు ఆశ్రమంలో యూట్యూబ్, రైతు బిడ్డ హరి సోమవారం నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి పండగ సందర్భంగా 2016 రూపాయలుకు నిత్యవసర సరుకులు అనాథలకు పంపిణీ చేయడం జరుగుతుందని చెప్పిన మాట ప్రకారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. యూట్యూబ్ లో పులివెందుల హరి ఛానల్ ను ఆదరిస్తున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమం నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘన జీవామృతం - పంటలకు ఘనమైన అమృతం




పులివెందుల, మేజర్‌న్యూస్: పులివెందుల మండలం ఈ,కొత్తపల్లి గ్రామపంచాయతీలో మాస్టర్ ట్రైనర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ రైతు సాధికారక సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ విజయ్ కుమార్ ఆశయాలతో రైతు ప్రసాద్ రెడ్డి కి ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో ఘన జీవామృతం తయారీ చేయడం జరిగింది. 100 కేజీల ఆవు పేడను తీసుకొని 2 కేజీల పప్పు దినుసుల పిండి,2 కేజీల నల్ల బెల్లం,తగినంత మూత్రం, గుప్పెడు పుట్ట మట్టి తీసుకుని అన్నింటినీ బాగా కలిసేలా కల తిప్పడం జరిగింది అన్నారు. నరసింహారెడ్డి మాట్లాడుతూ నీడన వారం రోజులు ఆరబెట్టున తర్వాత ఘన జీవామృతం తయారవుతుంది. తయారైన ఘనజీవామృతాన్ని ఏ పంటకైనా పంట పెట్టే ముందు పంట పెట్టిన తర్వాత మొక్కకు అందించడం వలన భూమి సారవంతమై మొక్కకు అన్ని రకాల పోషకాలు తీసుకొని మంచి పంటలు అందిస్తుని అన్నారు,ఈ కార్యక్రమంలో ఏ నరసింహారెడ్డి, మాస్టర్ ట్రైనర్ భాస్కర్ రెడ్డి, సిడిఐ సుభాని, ఐసిఆర్పి ప్రవీణ, లక్ష్మీదేవి, జయలత, ప్రమీల బాయ్, ముని లక్ష్మి, శివ పార్వతి పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి పోటీల్లో ట్రిపుల్ ఐటీ విద్యార్థులు ప్రతిభ



వేంపల్లె, మేజర్‌న్యూస్: జిల్లాస్థాయి సాంస్కృతిక యువజనోత్సవ పోటీల్లో ట్రిపుల్ ఐటీ విద్యార్థులు ప్రతిభ చూపారు. ఇటీవల స్టెప్ ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ సాంస్కృతిక విభాగాల్లో ట్రిపుల్ ఐటీ విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జానపద బృంద నాట్యం, జానపద గీతం, జానపద కవిత్వం తదితర విభాగాల్లో విశేష ప్రతిభ కనబర్చినట్లు డైరెక్టర్ కుమారస్వామి గుప్తా తెలిపారు. విధ్యార్థుల పట్ల డైరెక్టర్, ఏఓ రవికుమార్, ఫైన్ ఆర్ట్స్ హెచ్ఓడి పి.ఎం.ఖాన్ హర్షం వ్యక్తం చేసి, అభినందించారు.

# నేటి నుండి గ్రామాలలో పొలం పిలుస్తోంది




ముద్దనూరు మేజర్ న్యూస్ : నేటి నుండి పొలం పిలుస్తోంది కార్యక్రమం ప్రారంభం కానున్న సందర్భంగా ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను ముద్దనూరు మండల స్పెషల్ ఆఫీసర్ చాముండేశ్వరి అలాగే ముద్దనూరు తాసిల్దార్ రమాకుమారి, ముద్దనూరు ఎంపీడీవో చంద్రమౌళీశ్వర్ లు విడుదల చేసినట్లు ముద్దనూరు వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు.ఈ పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం మాదన్న గారి పల్లె, కోనాపురం గ్రామాలలో జరుగుతుందని తెలిపారు. వ్యవసాయంలో అదునాతన పద్ధ తుల గురించి రైతులకు వివరించేందుకు అలాగే తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడులను సాధించే విధానాలను తెలిపేందుకు ఈ పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు క్షేత్రస్థాయిలో రైతులతో కలిసి పంటలను పరిశీలించి అనంతరం గ్రామ ప్రజాప్రతినిధులతో కలిసి గ్రామ సభ ఏర్పాటు చేసి, రైతుల సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు, ఆ దిశగా వ్యవసాయ మరియు వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, శాస్త్రవేత్తలు అలాగే ప్రజా ప్రతినిధులు, ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు.

# బోనాలలో ఇటీవల మరణించిన కుటుంబాలను పరామర్శించిన ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి



లింగాల మేజర్‌న్యూస్: లింగాల మండలంలోని బోనాల గ్రామంలో ఇటీవల అనా రోగ్యంతో మరణించిన రామ క్రిష్ణరెడ్డి, రామిరెడ్డి కుటుంబాలను పరామర్శించిన కడప పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి వారి కుటుంబాలను పరామర్శించి వారి ఆత్మకు శాంతి కలగాలని ఆయన కోరారు. ఈ కార్యక్ర మంలో బోనాల గ్రామ నాయ కులు, బాబుల్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీల అభివృద్ధికి పెద్దపీట

## కల్లూరు విజయ భాస్కర్ రెడ్డి





చెన్నూరు, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీల అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని టీడీపీ మండల అధ్యక్షులు కల్లూరు విజయ భాస్కర్ రెడ్డి అన్నారు. సోమవారం చెన్నూరు గ్రామ పంచాయతీ ఆవరణంలో "ఇది మంచి ప్రభుత్వం ఎందుకంటే " అనే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలకులు గ్రామ పంచాయతీలను నిర్వీర్యం చేశారని నేడు టీడీపీ ప్రభుత్వంలో అధికారంలోకి వచ్చాక ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ పంచాయతీలకు ప్రత్యేక నిధులు ఏర్పాటు చేసి పంచాయతీ అభివృద్ధికీ వినియోగించుకోవాలన్నారు. టీడీపీ అధికారంలోకి రావడంతో గ్రామపంచాయతీలకు పూర్వ వైభవం వచ్చిందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లోనే పెన్షన్ పెంపు,మెగా డీఎస్సీ,ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు,రైతులకు ధాన్యం బకాయిలు చెల్లింపు,అన్నా క్యాంటీన్ల ప్రారంభం,వరద బాధితులు ఆదుకోవడం తదితర కార్యక్రమాలను ప్రభుత్వం 100 రోజుల చేసి చూపించారని ప్రజలకు వివరించారు. పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాకుండా అభివృద్ధి పరుగులు పెట్టించగల నాయకుడు చంద్రబాబు నాయిడు అన్నారు. చంద్రబాబు పాలనలో అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఇందిరెడ్డి శివారెడ్డి,రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుమ్మళ్ల మల్లికార్జున రెడ్డి,మైనారిటీ నాయకుడు షబ్బీర్ హుస్సేన్, ఆకుల ప్రసాద్ బాబు,ఎంపీడీవో సుబ్రహ్మణ్య శర్మ,ఈఓపీఆర్డి సురేష్ బాబు, ట్రాన్స్కో ఏఈ రామలింగారెడ్డి, పంచాయతీ కార్యదర్శి రామసుబ్బారెడ్డి, సర్పంచ్ వెంకటసుబ్బయ్య,సచివాలయ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు,ప్రజలు పాల్గొన్నారు.

# మన రాష్ట్రానికి పెద్ద కొడుకు చంద్రబాబు నాయుడే

## ఇది మంచి ప్రభుత్వంలి కార్యక్రమంలో భూపేష్ రెడ్డి



యర్రగుంట్ల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఇల్లూరు, వలసపల్లె గ్రామలలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన జమ్మలమడుగు నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్ చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి కి నాయకులు కార్యకర్తలు అభిమానులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా భూపేష్ రెడ్డి మాట్లాడుతూ పింఛన్లు పెంచి ఇస్తామని చెప్పాము కాబట్టి పెంచిఇచ్చామన్నారు. మాట ప్రకారం మాట నిలబెట్టుకున్న ప్రభుత్వం కాబట్టి ఇది మంచి ప్రభుత్వమని ఈరోజు మీకు తెలియజేస్తున్నామన్నారు. ఏ విధంగా మనకు యువగళంలో మనకు యువ నాయకుడు లోకేష్ మాట చెప్పిన ప్రకారం నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని, ఒకవేళ కల్పించలేని పరిస్థితుల్లో నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి నిరుద్యోగ యువకులకు ఉద్యోగాలు కల్పించే భాగంగానే ఈరోజు 16.437 ఉద్యోగాలకు నోటిఫికేషన్ చేయడం కూడా జరిగిందన్నారు,ఈరోజు ప్రతి ఒక్కరు ఆర్పిస్తున్నారు,మాట చెప్పిన ప్రకారం ఉద్యోగాలు నోటిఫికేషన్ ఇవ్వడం కూడా జరిగిందన్నారు, ప్రతి విషయంలో కూడా యువతకు గాని నిరు పేదలకు పెన్షన్ ఇవ్వడంలో గానీ రైతులకు సంబంధించిన డ్రిప్ ఇరిగేషన్ విషయంలోగాని కరెంటు నాణ్యమైనది కచ్చితంగా ఇస్తానే ఉన్నారు. జగన్ మోహన్ రెడ్డి ఫోటో వేసుకోవడం గాని లేదా పాసుబుక్కులపైఆయన ఫోటో వేసుకోవడం గాని రిజిస్ట్రేషన్ పేపర్ పై ఆయన ఫోటో వేసుకోవడం గాని మన పెద్దల పూర్వీకులు మన తాతల అబ్బల మనకు ఇచ్చిన ఆస్తి అయితే వాళ్ళ ఫోటోలన్నా ఉండాలి మన ఫోటోలన్నా ఉండాలి కానీ జగన్మోహన్ రెడ్డి ఆయన ఫోటో వేసుకొని ఏదో ఉద్ధరించినట్లు ఆయన ఏదో మనకు రాసి ఇచ్చినట్లు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ మనకు తీసుకొని వచ్చాడన్నారు. దానిని చంద్రబాబు నాయుడు పూర్తిగా రద్దుచేసి పాత పద్ధతిలోనే మనకు పాస్ బుక్కులు ఏ విధంగా మన తాతలు అబ్బలు మనకు రాసిచ్చిన వాళ్ళ ఫోటోలు వచ్చేటట్లుగా శ్రీకారం చుట్టారన్నారు. అన్న క్యాంటీన్ అనేది అందరికీ పేదలకు అన్నం పెట్టే విషయంలో జగన్మోహన్ రెడ్డి ఆలోచన కేవలం చంద్రబాబు నాయుడుకి ఎక్కడ మంచి పేరు వస్తాదని చెప్పి 2019లో ముఖ్యమంత్రి అయిన తర్వాత అన్న క్యాంటీన్‌ను తీసివేయడం జరిగిందన్నారు మంచి ఎవరు చేస్తున్న కూడా ప్రోత్సహించి ముందుకు పోవాలి తప్పా అన్న క్యాంటీన్ తీసివేయడం గాని లేదా అప్పుడు ఇచ్చిన అమరావతిని చంద్రబాబునాయుడుకు పేరు వస్తుందని మూడు రాజధానులు అయినా వైజాగ్ కర్నూల్ అమరావతి అని చెప్పి అలా అని ఏ ఒక్కటి అభివృద్ధి చేయలేక పోయాడన్నారు. కాబట్టి ఈ ఐదేళ్లలో అర్థం ఏమైందంటే చంద్రబాబు నాయుడు ఏదైనా మంచి కార్యక్రమాలు చేస్తే వాటిని ఏ విధంగా నిర్వీర్యం చేయాలని ఆలోచన లోనే జగన్మోహన్ రెడ్డి పరిపాలన సాగింది తప్పా ప్రజలకు మంచి చేయాలని ఉద్యోగ అవకాశాలు కల్పించాలి ఇటువంటి కార్యక్రమం చేయలేదన్నారు. ఎక్కువ వర్షపాతం నమోదు అయిపోయింది దాదాపు 60,70 ఏళ్లలో ఇది మళ్ళీ పునరావతం కాలేదు అప్పుడు కూడా అందరూ సహాయ సహకారాలు అందిస్తూ, విజయవాడకు మన జమ్మలమడుగు నియోజవర్గం నుండి కూడా పోయి వాళ్లకు సహాయం చేశామన్నారు, అటువంటి పరిస్థితుల్లో కూడా సాయం చేయకుండా, చంద్రబాబు నాయుడే వరదలు తెప్పించాడన్నారు, నిజంగానే మీరందరూ ఆలోచన చేయండి ఇది ఒకవేళ విపత్తు ప్రకృతి చేసినేది ఈ విలయం ,అది చంద్రబాబు నాయుడు చేయగల్గినేదయితే అది ఆయన వర్షాలు పడాలనో రైతులకు అవసరమయ్యే సమయాలలో వర్షాలు పడిచ్చే కార్యక్రమం చేసేవాడుకదా అన్నారు. జగన్మోహన్ రెడ్డి కేవలం విమర్శలు అయితే అవకాశం తీసుకుంటున్నారన్నారు వైసిపి సంబంధించిన నాయకులు గానీ ఎవరైనా గానీ ఆ విజయవాడకు పోయి అక్కడున్న స్థానికులకు సాయం చేసే పరిస్థితులలో లేరు, కాబట్టి ఇవన్నీ ఆలోచన చేస్తే మన రాష్ట్రానికి పెద్ద కొడుకు లాంటివాడు మన చంద్రబాబు నాయుడే అన్నారు. జయ రంగుల జగదీష్ మాట్లాడుతూ కేవలం వంద రోజుల్లోనే ఫోటోలు ప్రభుత్వం అభివృద్ధి వైపు దూసుకుపోతుందని, కేంద్ర ప్రభుత్వం సహాయ నిమిత్తం 2000 కోట్ల రూపాయలను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పం చాయతీరాజ్ శాఖకు విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శోభన్ బాబు, ఎంపిడిఓ భాగ్యలక్ష్మి, టిడిపి, బిజెపి జనసేన, మండల ఇన్చార్జిలు, అధికారులు నాయకులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## వి.సి. ఆచార్య కె.కృష్ణారెడ్డి




కడప వైవీయూ, మేజర్ న్యూస్: సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని,సాంకేతిక యుగంలో సామాజిక మాధ్యమాల వినియోగం పట్ల అవగాహన తోనే విలువల పరంగా, ఆర్థికంగా నష్టపోకుండా ఉండగల మని యోగి వేమన విశ్వవిద్యా లయం ఉపకుల పతి ఆచార్య కె. కృష్ణారెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయంలోని అన్నమాచార్య సెనేట్ హాల్లో ' సైబర్ సెక్యూరిటీ పై అవగాహన కార్యక్ర మం కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య పి పద్మ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఉపకుల పతి ఆచార్య కె. కృష్ణారెడ్డి మాట్లాడుతూ సాంకేతికత పెరిగే కొద్దీ సైబర్ క్రైమ్ పెరుగుతుండడం ఆందోళన కలిగిస్తోందన్నారు. మాధ్యమాలను వినియోగించే క్రమంలో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని, తెలియని వ్యక్తులతో పరిచయాలు , యాప్ లను క్లిక్ చేయకూడదన్నారు. భారతదేశంలో ప్రదాన సైబర్ నేరాల గురించి వివరించారు. సైబర్ సెక్యూరిటీ నిపుణులు పోతిరెడ్డి మాధవరెడ్డి కీలక ఉపన్యాసం చేస్తూ చేశారు కొత్త వ్యక్తులతో ఆన్లైన్ స్నేహం మంచిది కాదని, ప్రజల అమాయకత్వమే వారికి పెట్టుబడిగా మారుతుందన్నారు. యాపుల ద్వారా ప్రైవేటు రుణాలు తీసుకోవడం అత్యంత ప్రమాదక రమన్నారు. ఆన్లైన్ ద్వారా నష్టం జరుగుతుందని అనుమానం వచ్చిన వెంటనే సైబర్ క్రైమ్ పోలీసుల తలుపు తట్టాలన్నారు. ఇన్చార్జి ప్రిన్సిపల్ ఆచార్య పి పద్మ మాట్లాడుతూ విలువైన సూచనలు అందజేసిన మాధవరెడ్డిని ప్రశంసించారు. సైన్స్ విభాగ డీన్ ఆచార్య ఏజీ దాము మాట్లాడుతూ ఆన్లైన్ ద్వారా ఎలాంటి బెదిరిం పులు వచ్చిన వెంటనే తల్లిదం డ్రులకు తెలపాలన్నారు. కార్యక్రమం అనంతరం మాధవరె డ్డిని విశ్వవిద్యాలయం తరపున సత్కరించారు. ఈ సమావేశంలో ఎన్ఎస్ఎస్పిఓ డాక్టర్ సునీత, డా.కోట మృత్యుంజయ రావు, విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు

# మాదకద్రవ్యాల పైన అవగాహన కలిగి ఉండాలి స్వచ్ఛంద సేవా సంస్థలు



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్: మండల కేంద్రములోని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల లో స్వచ్ఛంద సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మాదక ద్రవ్యాల పక్షోత్సవాల 15 వ రోజు శ్రీ వీర బ్రహ్మేంద్ర స్వామి ఆశ్రమం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సబ్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ మత్తు మాదకద్రవ్యాలు వాడడం వలన యువత ఆరోగ్యం క్షీణించిపోయి మేధాశక్తి కోల్పోతున్నారని జీవితాలు నాశనం అవుతాయని కావున యువత ఈ దేశానికి వెన్నుముక కాబట్టి వారికి మాదకద్రవ్యాల పైన మంచి అవగాహన కల్పించే విధంగా స్వచ్ఛంద సేవా సంస్థలు అవగాహన సదస్సులు నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జిపిపి మూర్తి స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు మాలకొండయ్య, పుల్లగూర నారాయణ స్వామి ఫౌండేషన్ అధ్యక్షులు ఉపేంద్ర, బసిరెడ్డి, శ్రీనివాసులు, హిదాయ తుల్లా, ఉపాధ్యాయులు మొదలైన వారు పాల్గొన్నారు.

# స్పందించని పుల్లూరు పంచాయతీ అగ్రికల్చర్ అసిస్టెంట్




ఖాజీపేట మేజర్‌న్యూస్: కడప జిల్లా మైదుకూరు నియోజకవర్గం పరిధిలో ఖాజీపేట మండలంలోని పుల్లూరు పంచాయతీ లో గల అగ్రికల్చర్ అసిస్టెంట్ పంట నమోదు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నాడని పంచాయతీలోని పలువురు రైతులు వాపుతున్నారు రైతులు అగ్రికల్చర్ అసిస్టెంట్ కోసం ఎప్పుడు వెళ్ళినా ఆఫీసులో అగ్రికల్చర్ అసిస్టెంట్ ఉండటం లేదని ఒకవేళ ఆయన ఉన్నా సర్వర్ పనిచేయడం లేదని అంటున్నాడని పంచాయతీలోని పలువురు రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు పంట నమోదు చివరి రోజు కావడంతో ఇబ్బందులు పడుతున్నామని రైతులు ఆవేదన వ్యక్త పరుస్తున్నారు కావున ఇప్పటికైనా వున్నతాధికారులు స్పందించి మళ్లీ ఇటువంటి సమస్యలు పునరావృతం కాకుండా చూడాలని రైతులు కోరుతున్నారు.

# పారిశుధ్య కార్మికుల ఆరోగ్య పరిరక్షణ మనందరి బాధ్యత

## ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛత హి సేవ కార్యక్రమం





పులివెందుల అర్బన్, మేజర్న్యూస్ : పులివెందుల పట్టణంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి లో పారిశుధ్య కార్మికులకు ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం పురస్కరించుకొని పారిశుధ్య కార్మికులకు దేశ వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా ప్రారంభించినటువంటి స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా సోమవారం పారిశుధ్య కార్మికులకు ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రం లోని అన్ని నియోజకవర్గా లలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరాలలో భాగంగా పులివెందుల ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి లో సోమవారం ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక వైద్య శిబిరాన్ని పశ్చిమ రాయలసీమ పట్ట భద్రుల శాసన మండలి సభ్యులు రామ్ గోపాల్ రెడ్డి,మునిసిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్,బీజేపీ జిల్లా అధ్యక్షులు శశిభూషణ్ రెడ్డి, ఉపాధ్యక్షురాలు సుష్మా, బీజేపీ రాష్ట్ర సాంస్కృతిక కన్వీనర్ భానుప్రకాష్,బీజేపీ పులివెందుల అసెంబ్లీ కన్వీనర్ మహేశ్వర్ రెడ్డి,మునిసిపల్ కమీషనర్ రాముడు,వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీదేవి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మల్లీశ్వరి లు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆసుపత్రి లోని పారిశుధ్య కార్మికులకు మరియు మునిసిపాలిటీ పారిశుధ్య కార్మికులకు ఏర్పాటు చేసిన వైద్య శిబిరం లో వైద్య బృందం చే వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. కార్మికులకు రక్త పరీక్షలతో పాటు వారికి అవసరం అయిన అన్ని వైద్య పరీక్షలు నిర్వహించి చికిత్స చేసి వారికి అవసరం అయిన మందులను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ అభివృద్ధి లో కీలకం అయినటువంటి పారిశుధ్యం అని అలాంటి పారిశుధ్యం లో ప్రధాన పాత్ర పారిశుధ్య కార్మికులదే అని వారి ఆరోగ్య రక్షణ శైతం పణంగా పెట్టి ప్రజారోగ్యం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న పారిశుధ్య కార్మికుల ఆరోగ్యం పరిరక్షణ మనందరి బాధ్యత అని, ఈ ప్రత్యేక వైద్య శిబిరాలతో పారిశుధ్య కార్మికులకు ప్రభుత్వాలు ప్రత్యేక గుర్తింపు ఇవ్వడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమం లో ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ విఘ్నేష్, ప్రొఫెసర్ డాక్టర్ నవీన్, వైద్య బృందం,స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణికులకు అసౌకర్యంగా చిట్వేలి ఆర్టీసీ బస్టాండ్






చిట్వేలి,మేజర్న్యూస్: అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం ఆర్టీసీ అధికారులు చిట్వేలి ఆర్టీసీబస్టాండ్ లో సరైన వసతులు కల్పించలేదని ప్రయాణికులు తీవ్రస్థాయిలో అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. విజయవాడ లాంటి సుదూర ప్రాంతాల నుంచి ప్రయాణించి ఆర్టీసీ బస్టాండులో దిగుతున్న ప్రయాణికులకు కనీసం మరుగుదొడ్ల సౌకర్యం కూడా లేకపోవడం ప్రజల బాధలు వర్ణాతితంగా ఉన్నాయి అధికారులు అసమర్థతను తెలియజేస్తుంది ఆర్టీసీ బస్టాండులో ఒక్క ఆర్టీసీ అధికారి కూడా అక్కడ లేకపోవడంతో బస్సులు కూడా ఆర్టీసీ బస్టాండ్ లోపలికి సరిగా రావడం లేదని ప్రయాణికులు తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తున్నారు. కనీసం విద్యుత్తు సదుపాయం కూడా లేకపోవడంతో అక్కడ వేసవి తాపానికి నిలబడి ఉన్న ప్రయాణికులకు సౌకర్యంగా ఉండడం లేదు అలాగే భవనాలపై చెట్లు పెరుగుతున్నప్పటికీ కూడా అవి తొలగించకపోవడంతో భవనాలు దెబ్బతినే ప్రమాదం ఉందని ఇంతటి నిర్లక్ష్యం ఆర్టీసీ అధికారులు వహించకూడదని ప్రయాణికులకు సౌకర్యం కోసం ఏర్పాటు కాబడిన ఆర్టీసీ సంస్థప్రయాణికులకు సౌకర్యమే కల్పించలేకపోవడంతో ఆ సంస్థ పై చిట్వేలి ప్రజలు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా తక్షణమే ఆర్టీసీ ఉన్నత అధికారులు స్పందించి ఆర్టీసీ బస్టాండులో మరుగుదొడ్ల సౌకర్యంతో పాటు అన్ని రకాల సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.

# గుండెపోటుతో వ్యక్తి మృతి



తంబల్లపల్లి, మేజర్న్యూస్: గుండెపోటుతో వ్యక్తి మృతి చెందిన ఘటన తంబళ్లపల్లెలో సోమవారం చోటు చేసుకుంది. వివరాల మేరకు..తంబళ్లపల్లి మండల కేంద్రం లోని నాగేంద్ర వీధికి చెందిన వాసా భాస్కర్(48) సోమవారం సాలెవీధిలో గల శివాలయానికి వెళ్లి పూజలు, అభిషేకాలు చేశారు. అనంతరం ఆలయంలో పనులు చేస్తుండగా భాస్కర్‌కు గుండెపోటు రావడంతో కుప్పకూలిపోయాడు.గమనించిన భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు వెంటనే స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించగా.. వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్టు ధ్రువీకరించారు.దీంతో తంబళ్లపల్లిలో విషాద ఛాయలు అలుముకున్నాయి .కాగా మృతుడు భాస్కర్ కు భార్య కుమారుడు, కుమార్తె ఉన్నారు.

# టిడిపి 100 రోజుల పాలనలో ఏ సంక్షేమ పథకాలు అమలు చేశారో ప్రజలకు చెప్పాలి

## జెడ్పీటీసీ శివప్రసాద్ రెడ్డి

చక్రాయపేట, మేజర్న్యూస్: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలకు హామీ ఇచ్చిన సంక్షేమ పథకాలలో వందరోజుల పాలనలో ఏ ఒక్క పథకాన్ని కూడా అమలు చేయలేదని చక్రాయపేట జడ్పిటిసి శివప్రసాద్ రెడ్డి అన్నారు. పేదల పెన్షన్లు తొలగించడానికి వందరోజుల కార్యక్రమం నిర్వహించారా అని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన మరుసటి రోజు నుండి ప్రజలకు ఇచ్చిన హామీలన్నిటిని నెరవేర్చారని అందులో భాగంగానే గడపగడపకు మన ప్రభుత్వం ద్వారా కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి ప్రతి గడపకు వెళ్లి సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయా లేదా అని అడిగిమరీ అందించారని కొనియాడారు. ప్రస్తుత ప్రభుత్వ పాలన 100 రోజులు దాటిన ఏ ఒక్క పథకం కూడా ప్రజలకు అందించిన పాపాన పోలేదని ఇదే నా చంద్రబాబు ఇది మంచి ప్రభుత్వం పరిపాలన అని అన్నారు.

# విద్యార్థులు సమస్యలు పరిష్కరించాలి

## ఎస్ఎఫ్ఐ ఎంఈఓకు వినతిపత్రం



ఖాజీపేట, మేజర్న్యూస్: ఖాజీపేట మండలంలోని స్థానిక బాయ్స్ హై స్కూల్, కస్తూర్బా స్కూల్ గర్ల్స్ హై స్కూళ్ల, మోడల్ స్కూల్ , ఆంజనేయ కొట్టాల అప్పర్ ప్రైమరీ స్కూల్ లో మౌలిక సదుపాయాలు కల్పించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంలో ఖాజీపేట మండల ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ. కడప జిల్లా ఖాజీపేట మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు అలాగే టీచర్ల కొరత ఏర్పడతా ఉంది, ముఖ్యంగా %గ్లానూ% బాయ్స్ హై స్కూల్ నందు క్లాస్ రూమ్ చుట్టూ పరిశుభ్రంగా ఉండే విధంగా చేయాలని విద్యార్థులు అభ్యసించడానికి కంప్యూటర్లో పనిచేసే విధంగా చూడాలి, చదువుతో పాటు ఆట స్థలం ఏర్పాటు చేయాలని, అలాగే కస్తూర్బా స్కూల్ నందు విద్యార్థులు మరుగుదొడ్లతో చాలా ఇబ్బందులు పడుతున్నారు అలాగే అక్కడ వర్కర్లు తక్కువగా ఉన్నారు వాటిని వెంటనే భర్తీ చేయాలని, ఆట మైదానం ఏర్పాటు చేయాలని, అదేవిధంగా గర్ల్స్ హై స్కూల్ నందు హిందీ టీచర్, పిఈటి టీచర్ కొరత ఏర్పడింది, క్లర్కు కొరతా కూడా ఉంది. అదేవిధంగా ఆంజనేయ కొట్టాలు అప్పర్ ప్రైమరీ స్కూల్ నాడు నేడు పనులు పూర్తి కాకపోవడం వల్ల మందు బాబులకు నిలయంగం మారుతుంది. మోడల్ స్కూల్ నందు వంటగది లేక వంట చేయడానికి చాలా ఇబ్బంది పడుతున్నారు. కాబట్టి వెంటనే ప్రభుత్వ అధికారులు ఖాజీపేట విద్యార్థులకు న్యాయం చేసే విధంగా వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనకు సిద్ధమవుతామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి అభినయ్ కుమార్, ఎస్.ఎఫ్.ఐ నాయకులు సురేంద్ర, పండు పాల్గొన్నారు.

# అన్ని రంగాల్లో అభివృద్ధి లక్ష్యం

## మండల ప్రత్యేక అధికారి శ్రీకాంత్ నాయక్



రాజుపాళెం, మేజర్న్యూస్: స్వర్ణాంధ్రప్రదేశ్ లో భాగంగా అన్ని రంగాల్లో అభివృద్ధి లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించాలని మండల ప్రత్యేక అధికారి జిల్లా లేబర్ అధికారి బి. శ్రీకాంత్ నాయక్ అన్ని శాఖల అధికారులకు సూచించారు. సోమవారం మండల పరిషత్ సభ భవనంలో మండల విజన్ అభివృద్ధి ప్రణాళిక లో భాగంగా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ నాయక్ మాట్లాడుతూ వ్యవసాయం,పాడి పరిశ్రమ, నీటి సరఫరా విభాగం, హౌసింగ్ రెవిన్యూ సంక్షేమం మౌలిక సదుపాయాలు అన్ని రంగాల్లో ప్రణాళికలు తయారు చేయాలన్నారు. ఇందులో ప్రజల భాగస్వామ్యం చేసి వారి అభిప్రాయాలను కూడా సేకరించి ప్రణాళికలను రూపొందించాలన్నారు ప్రజలఅభివృద్ధి ఇతర రంగాల్లో ఏం చేస్తే బాగుంటుందో నివేదికలు తయారు చేసి ఇవ్వాలన్నారు ఎంపీడీవో షాకీర్ అలీ ఖాన్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర-2047 లక్ష్యంగా ఈ అభివృద్ధి ప్రక్రియలో క్యూఆర్ కోడ్ ఫీడ్ బ్యాక్ ద్వారా ప్రజల అభిప్రాయాలను సేకరించాలన్నారు అందుకు గ్రామస్థాయి అధికారులు ఇందులో ప్రజలు భాగస్వాములు అయ్యేటట్లుగా చూడాలన్నారు తహశీల్దార్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వ్యవసాయ రంగం ఇతర మౌలిక సదుపాయాల ద్వారా మంచి వృద్ధిరేటును సాధించేందుకు రైతులు ప్రజలను ఈ అభివృద్ధి ప్రణాళికలో చేర్చాలన్నారు. ఈ సమావేశంలో ఏ ఎస్ ఓ మహబూబ్ బాషా మండల వ్యవసాయ అధికారి శివరామ కృష్ణారెడ్డి ఆర్ డబ్ల్యు ఎస్ ఏఈ రాజా రామ్మోహన్ రెడ్డి హౌసింగ్ ఏఈ శేఖర్ విద్యుత్ శాఖ ఏఈ వేణుగోపాల్ పశువైద్యాధికారి లక్ష్మీదేవి రెవిన్యూ ఇన్ స్పెక్టర్ అశోక్ కుమార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయేశ్వరి గ్రామ రెవెన్యూ పంచాయతి కార్యదర్శులు పాల్గొన్నారు.